అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక
ఉదయం
తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 104 | శుక్రవారం 16-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

సస్పెండ్ చేయాల్సింది డిప్యూటీ సీఎంను.. చీఫ్ ఇంజనీర్‌ను కాదు!



- రాష్ట్రంలో విద్యుత్ కోతలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై చర్యలా?
- నాసిరకం బొగ్గు సరఫరాతోనే విద్యుత్ సంక్షోభం ఏర్పడిందని ఆరోపణ
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

2లో

మహిళా శక్తితోనే వికసిత భారత్ సాధ్యం

- మహిళలు మార్కెట్‌ను సృష్టించేవారిగా ఎదగాలి
- జాతీయ సరస్ మేళా ద్వారా 15 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ
- మహిళా సంఘాల ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్, విస్తృత మార్కెట్లు
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్



2లో

ఉపాధి కేంద్రాలుగా గ్రామాలు

- మహిళా శక్తికి వేదికగా సరస్ మేళా-2026
- మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది
- గ్రామీణ మహిళల ఉత్పత్తులకు 'స్వయం ఏపీ' బ్రాండ్-రాష్ట్రపతి ముర్ము

మిగతా 2లో



అమరావతి,**సత్యదీపిక ఉదయం**

గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు స్వయం ఏపీ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా–2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని కొనియాడారు. సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు. జాతీయ సరస్ మేళాలో 650 స్వయం సహాయక

వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల



తాడేపల్లి, **సత్యదీపిక ఉదయం** వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా గురువారం రాత్రి విడుదలైంది. వైఎస్సార్‌సీపీ విజయనగరం మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి, వైఎస్సార్‌సీపీ విశాఖ మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి పేరును పార్టీ ప్రకటించింది. మిగతా మేయర్ అభ్యర్థుల జాబితా:ఏలూరు మేయర్ అభ్యర్థిగా గంటా మోహన్‌రావు (జేఎంఆర్),
మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా లంకా జ్యోతి,ఒంగోలు మేయర్ అభ్యర్థిగా కుప్పం ప్రసాద్, నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి,

మిగతా 2లో



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యంగా కృషి చేయాలి

కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
ములుగు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి సీతక్క

నారద న్యూస్, ములుగు, **గ్లోబల్ న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

- మిగతా 2లో పేజీలో



రాష్ట్రపతి తో మంత్రి లోకేష్ భేటీ

అమరావతి, సత్యదీపిక ఉదయం

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, సరస్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం విజయవాడ నోవాటెల్ హోటల్ కు వెళ్లిన మంత్రి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము ని శాలువాతో ఘనంగా సత్కరించి మంగళగిరి చేనేత చీర, ఏటికొప్పాక కళాకృతిని బహూకరించారు.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా..
ఇదే మా విధానం

- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయం
- సీఎం చంద్రబాబు



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు.



'140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశారు'..

- 18వ ఆసియా క్రీడల్లో పతకాలు కొల్లగొట్టిన భారత బృందం
- ఆసియాడ్ విజేతలకు ప్రధాని అభినందన..!
- ఇటీవల ఆసియా క్రీడల్లో పతకాలతో మెరిసిన భారతబృందం

2లో

ఉపాధి కేంద్రాలుగా గ్రామాలు

సంఘాలు పాల్గొంటున్నాయని సీఎం తెలిపారు. ఇది కేవలం 14 రోజులపాటు జరిగే ప్రదర్శన కాదని, గ్రామీణ మహిళల ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయాన్ని పెంచడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయి లో గుర్తింపు తీసుకురావడం మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల మహిళలు తమ అనుభవాలను పంచుకోవడంతోపాటు విజయగాథలను తెలుసుకోవాలని, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

రూ.69 వేల కోట్ల టర్నోవర్‌తో డ్వాక్రా సంఘాలు:

ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు, 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సంఘాల ద్వారా రూ.69 వేల కోట్ల టర్నోవర్ నమోదవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు 3.5 కోట్ల మందికి చేరుతున్నాయని వివరించారు. గతంలో వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు సంపద సృష్టించే దిశగా అడుగులు వేశారని గుర్తుచేశారు. నిన్నటి వరకు పొదుపు సంఘాలుగా ఉన్న ఎస్ హెచ్ జీలు నేడు వ్యాపార సంస్థలుగా ఎదుగుతున్నాయని.. భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాలని సీఎం ఆకాంక్షించారు. మహిళలు ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా స్వయం ఏపీ పేరుతో మార్కెటింగ్ చేస్తామని తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ మార్కెట్ల నుంచి ప్రపంచ మార్కెట్ల వరకు మహిళల ఉత్పత్తులు చేరేలా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కున్నప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించడం, వారి ఆలోచనలకు విలువ ఇవ్వడం, కలలను సాకారం చేసుకునేందుకు అవసరమైన అవకాశాలు, సహకారం అందించడం సమాజ బాధ్యత అని అన్నారు.

ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలి:

సంక్షేమ పథకాలతో మహిళలకు భరోసా కల్పిస్తూనే, ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం పథకంతో పిల్లల చదువుకు అండగా నిలుస్తున్నామని, దీపం పథకంతో మహిళల ఖర్చులను తగ్గిస్తున్నామని చెప్పారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 100 కోట్ల ప్రయాణాలు చేశారని వెల్లడించారు. మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు సహా పలు ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం నుంచి అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక చిన్న ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. మహిళల భద్రత, ఆత్మగౌరవం, సాధికారతకు ప్రాధాన్య మిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఇంట్లోని ప్రతి మహిళను ప్రోత్సహించాలని, వారి కలలు నిజం చేసుకునేందుకు కుటుంబ సభ్యులు అండగా నిలవాలని సూచించారు.

కార్యక్రమంలో రాష్ట్రగవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, అనిత తదితరులు హాజరయ్యారు.

సస్పెండ్ చేయాల్సింది డిప్యూటీ సీఎంను.. చీఫ్ ఇంజనీర్‌ను కాదు!

హనుమకొండ అక్టోబర్15: రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు బాధ్యత వహించాల్సిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై చర్యలు తీసుకోకుండా, పేద సామాజిక వర్గానికి చెందిన చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గురువారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్షలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అధికారులను బాధ్యులను చేస్తూ చేతులు దులుపుకోవాలని చూస్తోందని విమర్శించారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అర్ధరాత్రి వరకు విధులు నిర్వహించే గిరిజన సామాజిక వర్గానికి చెందిన సురేష్ అనే అధికారిని సస్పెండ్ చేయడం అన్యాయమని ప్రవీణ్ కుమార్ అన్నారు. విద్యుత్ శాఖలో నెలకొన్న సమస్యలకు అసలు కారణాలను గుర్తించకుండా ఒక అధికారిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఇంధన శాఖపై ప్రభుత్వం ఎందుకు సమీక్షలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ రంగంలో అనుభవం ఉన్న నిపుణుల సేవలను వినియోగిం చుకోవాల్సిన అవసరం ఉందని, థర్మల్ పవర్ స్టేషన్లలో ఐఏఎస్ అధికారుల నియామకాలపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత రంగాల్లో నైపుణ్యం ఉన్నవారిని కాకుండా ఇతరులను నియమిస్తున్నారని విమర్శించారు.

నాసిరకం బొగ్గుతోనే విద్యుత్ కష్టాలు

విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నాణ్యమైన గ్రేడ్-9 బొగ్గుకు బదులుగా నాసిరకం బొగ్గును సరఫరా చేయడం వల్ల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ కోతలు ఎల్‌నినో ప్రభావంతో వచ్చినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడినవేనని విమర్శించారు.

మహిళా శక్తితోనే వికసిత భారత్ సాధ్యం

అమరావతి, మహిళా శక్తిని ఆర్థిక శక్తిగా మార్చడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని
కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గురువారం విజయవాడ లో జాతీయ సరస్ మేళా ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించగలరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన ఆరు కోట్ల మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఇప్పటికే సుమారు మూడున్నర కోట్ల మంది మహిళలు లక్ష్యాన్ని చేరుకున్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఒడిశాలోని మారుమూల మన్యం నుంచి భారత రాష్ట్రపతి పీఠం వరకు సాగించిన ప్రయాణం, ద్రౌపది ముర్ము జీవితం మహిళల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకు, సామర్థ్యానికి నిదర్శనం. అడుగడుగునా సామాజిక అడ్డంకులు, వ్యక్తిగత జీవితంలో తీరని విషాదాలు ఎదురైనా, ఆ కన్నీటినే సమాజ సేవకు ఇంధనంగా మార్చుకున్న అపర ధైర్యశాలి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒకప్పుడు బ్యాంకు గుమ్మం తొక్కడానికే భయపడిన గ్రామీణ మహిళలు, నేడు దేశ బ్యాంకింగ్ వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారు. 2014లో సుమారు రూ.23 వేల కోట్లుగా ఉన్న మహిళా సంఘాల వార్షిక రుణ లావాదేవీలు గణనీయంగా పెరిగాయి. ఇప్పటివరకు మహిళా సంఘాలకు సుమారు రూ. 13 లక్షల కోట్ల రుణాలు అందించబడ్డాయి. డ్వాక్రా సంఘాలకు మరింత ఊతమిచ్చేలా రూ. 20 లక్షల వరకు రుణాలపై ప్రాసెసింగ్, తనిఖీ, డాక్యుమెంటేషన్ తదితర ఛార్జీలను రద్దు చేయడం ద్వారా ఒక్కో డ్వాక్రా సంఘానికి సుమారు రూ.33 వేల వరకు ఆదా అయ్యే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. రాష్ట్రంలో అమలు చేసిన ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించింది. మహిళా సంఘాల లావాదేవీల్లో పారదర్శకత పెంచేందుకు, డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టింది. స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాలను, వారి ఆర్థిక లావాదేవీలను డిజిటలైజ్ చేయడం కోసం భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ లోకో ఎస్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గతంలో ఢిల్లీకి పరిమితమైన జాతీయ సరస్ మేళాను విజయవాడలో నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు.

‘140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశారు’..

దేశం గర్వపడే ప్రదర్శన చేసిన క్రీడాకారులతో గురువారం భేటీ అయిన మోడీ ‘మీరు 140 కోట్ల భారతీయులను గర్వపడేలా చేశార’ని అన్నారు. ఆసియాడ్‌లో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన అథ్లెట్లు, క్రికెట్ టీమ్‌లను ప్రధాని ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో సన్మానించారు. ఈ సందర్భంగా భారత బృందం సతకాలు చేసిన జెర్సీని మోడీకి బహూకరించింది.నగోయ వేదికగా జరిగిన 18వ ఆసియా క్రీడల్లో పతకాలు కొల్లగొట్టిన భారత బృందాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోడీ కలిశారు. గత ఎడిషన్‌లో మాదిరిగా ఈసారి సెంచరీ కొట్టకున్నా సరే దేశ ప్రజలంతా గర్వపడే ప్రదర్శన చేసినందుకు వారిని మోడీ అభినందించారు.
‘మీరు 140 కోట్ల భారతీయులు గర్వపడేలా చేశారు. పోడియం మీద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరేయడం మీరు సాధించిన పెద్ద విజయం. అందుకే.. ఈ విజయం మీది మాత్రమే కాదు దేశంలోని కోట్లాది మందికి చెందుతుంది. దేశ ప్రజలందరి తరఫున మిమ్మల్ని అభినందిస్తున్నా. 18వ ఆసియాడ్‌లో గెలుపొందిన 85 పతకాల్లో.. 38 మహిళా అథ్లెట్లు సాధించినవే. వీటిలో పదకొండు స్వర్ణాలు ఉండడం భారత్‌కు చాలా ప్రత్యేం. అద్భుత ప్రదర్శన చేసిన మహిళా అథ్లెట్లకు నేను శు భాకాంక్షలు తెలియజేస్తున్నా. ఇక్కడ హాకీ జట్లు రెండు ఉన్నాయి. హాకీలో పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు పట్టేశాయి.ముఖ్యంగా.. మహిళల జట్టు 41 ఏళ్ల తర్వాత ఆసియాడ్‌లో మొదటిసారి పసిడి పతకంతో చరిత్ర లిఖించింది’ అని ఆసియా క్రీడల బృందంతో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడా శాఖా మంత్రి మన్సూఖ్ మాండవీయ, భారత కోచింగ్ బృందం, తదితరులు పాల్గొన్నారు. ఇటీవలే ముగిసిన ఆసియా క్రీడల్లో వందకు పదిహేను పతకాల దూరంలో ఆగిపోయిన భారత్.. నాలుగో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే.

సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం

ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ‘స్వయం ఏపీ’ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచు కుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అంది పు చ్చుకోవాలని మహిళలకు సూచించారు.

సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

‘స్వయం ఏపీ’ బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే ‘వికసిత్ భారత్’ లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మేయర్, మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల

కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డి
మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులు:
ఇచ్ఛాపురం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా రాజ్యలక్ష్మి, పలాస మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా తలసు శ్రీపద్మ, నర్సీపట్నం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా చింతకాయల అనిత, యలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బి.తులసి,తుని మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పిట్ట రామతులసి, కొవ్వూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా మన్నె పద్మ,
రామచంద్రాపురం మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా నాగేశ్వరరావు, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా నల్లమోతు తేజస్వీ,
తెనాలి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా మద్దలి శేషాచలం, చీరాల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా డా.ఇస్తార్ల శెర్లి, బద్వేల్ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పొర్రెడ్డి నరసింహారెడ్డి, పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా వైఎస్ ప్రమీలమ్మ, మదనపల్లె మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా జింక చలపతి.

నగర పంచాయతీ అభ్యర్థులు:
ఏలేశ్వరం నగర పంచాయతీ అభ్యర్థిగా బదిరెడ్డి ఆశా లత,
ఉయ్యూరు నగర పంచాయతీ అభ్యర్థిగా పైడముక్కల దివ్య,
గురజాల నగర పంచాయతీ అభ్యర్థిగా పోలు వీరా రెడ్డి,
కనిగిరి నగర పంచాయతీ అభ్యర్థిగా పులి శాంతి రెడ్డి,
బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభ్యర్థిగా షేక్ షకీలా బేగం,
కమలాపురం నగర పంచాయతీ అభ్యర్థిగా మార్జుల కవిత లను ప్రకటించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యంగా కృషి చేయాలి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. కార్యకర్తల నిరంతర శ్రమ, త్యాగాల ఫలితంగానే నాయకులు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి

ములుగు జిల్లా అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలతో కూడుకున్నదని, ఇక్కడి నిరుపేద యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే పలు జాబ్ మేళాలు నిర్వహించినట్లు చెప్పారు. ఉపాధి కోసం యువత తమ కుటుంబాలను విడిచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులను తగ్గించేందుకు స్థానికంగానే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటీ రంగంతో పాటు ఆయిల్‌పామ్ పరిశ్రమ, ఇతర పరిశ్రమలను జిల్లాకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రేపే సీజేపీ భారీ నిరసన..

అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్న ఢిల్లీ పోలీసులు

ఢిల్లీ, ఢిల్లీలో సీజేపీ చేపట్టనున్న ఆందోళన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు గురువారం వివరించారు. సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం, అక్టోబర్ 16న భారీ నిరసనకు ఆ పార్టీ ఫౌండర్ అభిజీత్ దీప్కే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ వద్ద ఉన్న సెంట్రల్ పార్క్‌లో లెట్రో దో తిరంగా పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు దీప్కే ప్రకటించారు. దీనికోసం కార్యకర్తలు, దేశభక్తులు జాతీయ జెండాలతో రావాలని దీప్కే పిలుపునిచ్చారు.అయితే, ఈ నిరసనను వ్యతిరేకిస్తూ ఢిల్లీకి చెందిన వ్యాపార సంఘం అయిన పలికా బజార్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీజేపీ ఆందోళన వల్ల తమ వ్యాపారం దెబ్బ తింటుందని, తాము నష్టపోతామని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని, పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఢిల్లీ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ నితిన్ వాసుదేవ్ సంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మ ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు గురువారం ఢిల్లీ పోలీసులు బదులిచ్చారు.

సీజేపీ, ఆ పార్టీ ఫౌండర్ దీప్కే చేపట్టనున్న ఆందోళన విషయంలో తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఎలాంటి ఆందోళన తలెత్తకుండా, ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు కోర్టుకు హామీ ఇచ్చారు. తగిన నిఘా, భద్రత ఏర్పాటు చేశామని, అవసరమైతే దీప్కేపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోర్టుకు పోలీసులు వివరించారు. ఇదే సమయంలో.. సీజేపీ, దీప్కే ఈ ఆందోళన చేపట్టకుండా చూడాలంటూ పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. వారు ఆందోళన చేయకుండా నిరోధించేలా తాము ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంది.

అయితే, ఈ విషయంలో ఇప్పటికే తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చామని కోర్టు తెలిపింది. సీఈసీ రాజీనామా కోరుతూ సీజేపీ ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా ఆందోళన జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలో నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను ఇప్పటికే సీజేపీ అగ్రనేతలు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తిహార్ జైలుకు తరలించారు.

తారువాలో తుది శ్వాస విడిచిన మాజీ డిప్యూటీ సీఎం బుడి మాతృమూర్తి అమ్మణమ్మ



అనకాపల్లి అక్టోబర్ :15(సత్యదీపిక ఉదయం బ్యూరో)
దేవరపల్లి మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బూడి ముత్యాలనాయుడు మాతృమూర్తి బూడి అమ్మనమ్మ (88) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తారువలోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. దీంతో మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు ఇంట విషాదం నెలకొంది. మాతృమూర్తి పార్థివదేహం వద్ద ముత్యాలనాయుడు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దీంతో స్వగ్రామం తారువలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ముత్యాలనాయుడు మాతృమూర్తి అమ్మనమ్మ మృతి పట్ల పలువురు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, అధికార్లు సంతాపం తెలిపారు . అమ్మనమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతున్నట్లు ప్రకటించారు. గురువారం తారువ గ్రామంలో ఉదయం 10 గంటలకు అమ్మనమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలు నుంచి వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

డాక్ సేవకులు ధర్నా



అమలాపురం, అక్టోబరు 15 (సత్య దీపిక ఉదయం విలేకరి) :
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా...అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఆల్ ఇండియా డాగ్ సేవకు యూనియన్ పిలుపుమేరకు డాక్ సేవకులు ధర్నా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎన్.ఎఫ్.పి.ఇ.డివిజన్ అధ్యక్షులు జీ.వి.రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వి.వి.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నా ఎటువంటి సౌకర్యాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను ఇప్పటికైనా డిపార్టుమెంటు ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. డాక్ సేవకులను 8వ వేతన సంఘం పరిధిలోనికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పి.నారాయణరావు, సి. హెచ్. కేనన్య, వి.సూర్యరాజు, వై. వీర భద్రరావు, మహ్మద్ వలీబాబా తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ లో చేరిన కారుణ్య ట్రస్ట్ చైర్మన్ తుంగా నాగేశ్వరరావు



పాలకొల్లు, అక్టోబర్ 15(సత్య దీపిక ఉదయం)ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి.ఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆచంట నియోజకవర్గ జనసేన పార్టీ లో కారుణ్య ట్రస్ట్ చైర్మన్ తుంగా నాగేశ్వరరావు చేరడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా ఆర్. కృష్ణయ్య బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర కార్మిక విభాగ అధ్యక్షులు శిడగం రవి శేఖర్
మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రిలో అత్యాధునిక ఎమర్జెన్సీ, ట్రామా కేర్ సెంటర్

● ప్రారంభించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

● ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మెడ్ యునైటెడ్ ఆసుపత్రి లక్ష్యం





లిఅమలాపురం, అక్టోబర్ 15 (సత్య దీపిక ఉదయం విలేకరి) :అమలాపురంలో ఎస్. కే. బి .ఆర్ కళాశాల రోడ్ లో గల మెడ్‌యునైటెడ్ హాస్పిటల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎమర్జెన్సీ అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను రాష్ట్ర కార్మిక, కర్మాగారాల శాఖ, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమాదాలు, గుండె సంబంధిత సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. అధునాతన వైద్య సదుపాయాలను మెడ్ యునైటెడ్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.కోనసీమ ప్రాంతంలో వైద్య సేవల విస్తరణకు కిమ్స్ వైద్య కళాశాల అధినేత, చైతన్య గ్రూప్ చైర్మన్ శ్రీ చైతన్య రాజు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వైద్య విద్య, ఆధునిక వైద్య సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాల్లో ఆయన నాయకత్వం ప్రాంతీయ వైద్య రంగానికి తోడ్పాటు నందిస్తోందని ఎమ్మెల్యే శ్రీ ఆనందరావు అన్నారు.అత్యవసర సమయాల్లో రోగులకు సకాలంలో చికిత్స అందించేలా వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, కర్రి దత్తుడు, సీబీఓ విజయ్, కిమ్స్ ప్రతినిధి సురేష్, గుమ్మళ్ల శివప్రసాద్, పార్వతి పాల్గొన్నారు.మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్‌కు చెందిన ఎమర్జెన్సీ వైద్యులు డాక్టర్. రాజీవ్, డాక్టర్. సురేంద్ర, డాక్టర్ ప్రణీత్, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. అశోక్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘువీర, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్. రామ్ అభిషేక్, డాక్టర్. హరి ప్రియ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్. కిషోర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటాలజిస్ట్ డాక్టర్ సుధీర్, డాక్టర్ లహరి ,డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కేంద్రంలో ప్రమాద బాధితులు, గుండె సంబంధించిన అత్యవసర సమస్యలు , బ్రెయిన్ స్ట్రోక్ తో పాటు ఇతర కిష్టమైన వైద్య పరిస్థితుల కు సత్వర చికిత్స అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. కోనసీమ అమలాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలను మరింత చెరువు చేయడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

కరువుతో అల్లాడుతున్నాము. పంటలో వేసినవి ఎండిపోయాయి.

•మా గిరిజనులకు ప్రభుత్వం ఆదుకోవాలి
• నోట్లో ఆకులు. గడ్డి తినాలా వినూత్నంగా ఆందోళన చేసిన గిరిజనులు



అనకాపల్లి అక్టోబర్ :15(సత్యదీపిక ఉదయం బ్యూరో)
అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ లోసింగి రెవెన్యూ గ్రామంలో 70 కుటుంబాల వారిని 180 ఎకరాల భూమిలో మెట్టు ధాన్యం. సోలు సామలు. పంటలు వేసాము ఎల్లోని ప్రభావంతో మా పంటలు మొత్తం ఎండిపోయాయి. మా భూములు మీ సర్వే చేశారు. మధ్యలోని నిలుపుదల చేశారు. బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి. ప్రతి ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి. ఆడుతాడు పంటలు విత్తనాలు సరఫరా చేయాలి. నష్టపోయిన పంటను అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను మా రెవిన్యూ గ్రామాల్ని సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలి. మేము ఏం తిని బతకాలి. గడ్డి తిని బతకాల. మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ సర్వే చేసిన రిపోర్టును మాకు అందజేయాలి. వీబీజీ రమ – జి 11 ద్వారా రోజుకి 600 రూపాయలు వేతనం ఇచ్చి. 200 రోజులు పని దినాలు కల్పించాలి. బియ్యం రేట్లు తగ్గించాలి. కూలి డబ్బులు లేక అల్లాడుతున్నాము. ప్రభుత్వం తక్షణమే స్పందించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. కిలో నరసయ్య తదితరులు పాల్గొన్నారు

అనకాపల్లి, కసింకోట మండలాల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కొణతాల అత్యవసర సమావేశం..



అనకాపల్లి, అక్టోబర్ 15(సత్య దీపిక ఉదయం రిపోర్టర్)రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి నియోజకవర్గంలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకు న్నాయి. ఈ క్రమంలో అనకాపల్లి, కసింకోట మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని కొణతాల రామకృష్ణ గారు సూచించారు. అలాగే కూటమి అభ్యర్థులు అన్ని స్థానాల్లో విజయం సాధించేలా సమన్వయంతో పనిచేస్తూ 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మండల స్థాయి నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, కసింకోట మండలాల జనసేన నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ కనకదుర్గమ్మవారి దర్శనానికి ఈతకోట నుంచి భవానీల పాదయాత్ర ప్రారంభం

● భక్తిశ్రద్ధలతో భవానీ దీక్ష చేపట్టి అమ్మవారి దర్శనానికి పయనం
● విజయదశమి నాటికి ఇంద్రకీలాద్రికి చేరుకోనున్న భవానీలు



రావులపాలెం,అక్టోబరు 15.
(సత్యదీపిక ఉదయం ప్రతినిధి) దుర్గమ్మ దర్శనానికి కాలినడకన బయలుదేరిన పలువురు భవానీలు మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన పలువురు భవానీలు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం గురువారం నాడు భక్తిశ్రద్ధలతో పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా తొలుత ఈతకోట గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందిన భవానీలు విజయవాడలోని ఇంద్రకీలాద్రికి పాదయాత్రగా బయలుదేరారు.

11 రోజులపాటు నియమనిష్ఠలతో దీక్ష

భవానీలు 11 రోజులపాటు కఠిన నియమనిష్ఠలతో భవానీ దీక్షను ఆచరిస్తూ, అమ్మవారి నామస్మరణ చేసుకుంటూ తమ పాదయాత్రను కొనసాగించనున్నారు. భక్తిభావంతో సాగుతున్న ఈ పాదయాత్రలో భాగంగా విజయదశమి పర్వదినం నాటికి విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధికి చేరుకుని జగన్మాతను దర్శించుకోవాలని భవానీలు సంకల్పించారు.

భవానీలకు ప్రజా సేవకుడు గండ్రోతు దుర్గాసురేష్ అభినందనలు

అమ్మవారిపై అపారమైన భక్తివిశ్వాసాలతో భవానీ దీక్ష చేపట్టి పాదయాత్ర ప్రారంభించిన భవానీలకు ఈతకోట గ్రామానికి చెందిన ప్రజాసేవకుడు గండ్రోతు దుర్గాసురేష్ అభినందనలు తెలిపారు.
ఆ జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు భవానీలందరిపై ఎల్లవేళలా ఉండాలని, వారి పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి దర్శనంతో భవానీలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగింది

రాజోలు, అక్టోబర్ 15 సత్య దీపిక ఉదయం విలేకరి : స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల కేటాయింపులో రాజోలు నియోజకవర్గంలో అన్యాయం జరిగిందంటూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కలక్టరేట్లో గురువారం రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు జేఏసీ నాయకులు కలెక్టరేట్లో ని జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావును కల్సి రాజోలు నియోజకవర్గంలో ఒక్క జెడ్పిటిసి సీటుతో పాటుగా ఒక్క ఎంపీపీ సీటు కూడా ఎస్సీ రిజర్వు కాకపోవడంపై పిర్యాదు చేసినట్లు తెలిపారు రాజోలు నియోజకవర్గంలో 7 గ్రామాలు ఉన్న మామిడికుదురు మండలం ఒక్కటే ఎస్సీ మహిళ కు రిజర్వు అయ్యిందని, మిగిలిన మూడు మండలాల జెడ్పిటిసి,
నాలుగు మండలాల ఎంపీపీ స్థానాల్లో ఒకటి కూడా రిజర్వు కాకపోవటంపై దర్యాప్తు చేయ్యలన్నారు. నియోజకవర్గంలో చాలా వరకు మేజర్ పంచాయతీలు ఎస్సీ రిజర్వు కాకపోవడంపై కూడా పిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృ

జైలర్ 2' మూవీ రివ్యూ..

సినిమా పేరు: జైలర్ 2
తారాగణం: రజనీకాంత్, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, హృతిక్‌రోషన్, మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, రమ్యకృష్ణ, ఎస్.జె.సూర్య..
దర్శకత్వం: నెల్సన్ దిలీప్‌కుమార్
నిర్మాణం: కళానిధి మారన్..
సంగీతం: అనిరుధ్



రజనీకాంత్ 'జైలర్' సినిమా ఆయన కెరీర్‌లోనే టాప్ గ్రాసర్‌గా నిలిచింది. దాదాపు 650కోట్ల పైచిలుకు వసూళ్లు రాబట్టిన సినిమా అది. సాధారణంగా సూపర్‌స్టార్ సినిమాకు అంచనాలు సహజం. అందునా ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ 'జైలర్'కు సీక్వెల్ అనగానే మళ్లీ తెరపై టైగర్ ముత్తువేల్ పాండియన్ జారీ చేసే హుకుం ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకొని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తలైవా అభిమానులతో పాటు సామాన్య ప్రేక్షకులు సైతం 'జైలర్ 2' కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఎన్నో విడుదల తేదీలను మార్చుకున్న ఈ సినిమా ఎట్టకేలకు గురువారం విడుదలైంది. మరి 'జైలర్' స్థాయిలో 'జైలర్ 2' ఉన్నాడా? మళ్లీ టైగర్ ముత్తువేల్ పాండియన్ తనదైన స్టైల్‌లో తనదైన గ్రేస్‌తో వెండితెరను షేక్ చేశాడా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి...

కథ

రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ తన కొడుకుతోపాటు విలన్ వర్మ(వినాయకన్)ను కూడా చంపడంతో 'జైలర్' కథ ముగిసింది. ఇక తమ అనుచరుడైన వర్మను చంపిన వ్యక్తి కోసం ప్రమాదకరమైన కల్పక్ కుటుంబం (ఎస్.జె.సూర్య ఫ్యామిలీ) వెతకడం మొదలుపెట్టడంతో 'జైలర్ 2' కథ మొదలవుతుంది. ఓపెన్‌చేస్తే.. రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ ఓ సూపర్ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తుంటాడు. తన కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్న ముత్తువేల్ పాండియన్ చుట్టూ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో అనుకోని సమస్యలు చుట్టుకుంటాయి. గడిచిన సంఘటన ప్రతిఫలం ఇంకా తనను వెంటాడుతున్నదని, తన కుటుంబం సమస్యల్లో ఉన్నదని ముత్తువేల్‌కి అర్థమవుతుంది. దాంతో తను అలర్ట్ అవుతాడు. తనకోసం వెతుకుతున్న వాళ్లను ట్రాప్‌లోకి దించి, ఒక్కో సమస్యలను అధిగమించుకుంటూ, కల్పక్ కుటుంబాన్ని ముత్తువేల్ ఏ విధంగా అంతమొందించాడు? అనేది మిగతా కథ.

విశ్లేషణ

తొలి పార్ట్ ముగింపులోనే రాబోయే సమస్య గురించి డిస్కస్ చేశాడు దర్శకుడు నెల్సన్. ఆ సమస్యను ఎస్.జె.సూర్య కుటుంబం రూపంలో చాలా భయంకరంగా రివీల్ చేశాడు. తొలి పార్ట్‌లో ముత్తువేల్ పాండియన్ మాత్రమే ఆడియన్స్‌కి డైనోసార్‌లా కనిపించాడు. ఈ సెకండ్ పార్ట్‌లో విలన్‌లతో కలిపి ఓ జురాసిక్ పార్క్‌నే చూపించేశాడు నెల్సన్. తెరపై మానవరూపంలో ఉన్న డైనోసార్లు కొట్టుకున్నట్టుంది సినిమా. ఒక్కో సమస్యని అధిగమిస్తూ, ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో సినిమాను నడిపించాడు నెల్సన్.

రజనీకాంత్‌ని శారీరకంగా ఆయన పెద్ద ఇబ్బంది పెట్టలేదు. కేవలం ఆయన చరిష్మాను, ఆయన స్టైల్‌ని, ఆయన ఆరాని మాత్రమే వాడుకుంటూ ఓ సూపర్‌స్టార్‌తో సినిమా ఎలా తీయాలో చూపించాడు నెల్సన్. టైగర్ చేతిలో ఆయుధాల్లా మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, హృతిక్‌రోషన్ అదరగొట్టేశాడు. వాళ్ల స్క్రీన్ ప్రెజన్స్ ఓ రేంజ్‌లో ఉంది. జాకీష్రాఫ్ క్యారెక్టర్ అంతగా ఆకట్టుకోలేదు. సినిమా ఆద్యంతం ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తోనూ ఎమోషనల్‌గా సాగింది. ముఖ్యంగా పరిస్థితులకు తగ్గట్టు వేరియేషన్స్ చూపిస్తూ తలైవా నటించిన తీరు సూపర్. నెల్సన్ స్క్రీన్‌ప్లే ఈ సినిమా ప్రాణం. ముఖ్యంగా క్లైమాక్స్, ప్రీ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్. అయితే.. 'జైలర్' ఫస్ట్ పార్ట్‌లో ఉన్నన్ని భావోద్వేగాలు సెకండ్ పార్ట్‌లో కనిపించవు. రజనీ మార్క్ ఎలివేషన్స్, అతిథి పాత్రలు అకట్టుకున్నా.. ఓ సందర్భంలో ఫస్ట్ పార్ట్‌నే చూస్తున్న ఫీల్ కలుగుతుంది. అభిమానులకు మాత్రం ఈ సినిమా విజువల్ ఫీస్టే.

నటీనటులు

జైలర్ ముత్తువేల్ పాండియన్‌గా రజనీకాంత్ మరోసారి విశ్వరూపం చూపించారు. సీరియస్‌గా ఉంటూ కామెడీ పండించడం.స్టైలిష్‌గా యాక్షన్‌ని పండించడం.. ముఖ్యంగా కొడుకు విషయంలో తను చేసింది కుటుంబానికి తెలిసిన సందర్భంలో పలికించిన హావభావాలు నిజంగా సూపర్. ఆయనలోని కంప్లీట్ యాక్టర్‌ని ఇందులో చూడొచ్చు. ఇక విలన్ కల్పక్‌గా సూర్య తనదైన శైలిలో అదరగొట్టేశాడు. విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి నెగిటీవ్ పాత్రల్లో అద్భుతంగా నటించారు.

సాంకేతికంగా..

రజనీకాంత్‌ని చూపించడంపై వందశాతం దృష్టిపెట్టాడు నెల్సన్. కథపై మాత్రం పూర్తిగా దృష్టిపెట్టలేదు. కథపై కూడా ఇంకాస్త వర్క్ చేస్తే సినిమా ఇంకా బాగా వచ్చేది. ఇక అనిరుధ్ ఆర్.ఆర్‌తో చెలరేగిపోయాడు. పాటలు కూడా వినడానికీ, చూడ్డానికి కూడా బావున్నాయి. ఎడిటింగ్, కెమెరా వర్క్ సమర్ధనీయంగానే ఉన్నాయి. మొత్తంగా సూపర్‌స్టార్ల సమ్మేళనం ఈ సినిమా. మాస్ ప్రేక్షకులకైతే ఈసినిమా కన్నుల పంటే. తలైవా అభిమానులకైతే విందుభోజనమే అనాలి.

కథలు నచ్చక..కాస్త విరామం..!

మృణాల్ ఠాకూర్ నటిస్తున్నదని, ఆమె షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని ముంబై సినీ వర్గాల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకూ చిత్రబృందం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



తొమ్మిది నెలలుగా తాను ఒక్క చిత్రాన్ని కూడా అంగీకరించలేదని అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్ స్పష్టం చేసింది. అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో ఈ భామ కీలక పాత్రను పోషిస్తుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'గత తొమ్మిది నెలలుగా ఏ సినిమాకూ సంతకం చేయలేదు. ఆఫర్లు బాగానే వస్తున్నాయి. కానీ కథలు నా మనసుకు నచ్చడం లేదు.

అందుకే సినిమాలకు విరామం తీసుకున్నా. ఒక సినిమా కోసం మూడునాలుగు నెలల సమయాన్ని వెచ్చించాల్సి వస్తున్నది. అంత సమయాన్ని కేటాయిస్తున్నామంటే కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి కదా' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. 'రాకా' సినిమాలో

సంబరాల ఏటిగట్టు' తర్వాత సాయి తేజ్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఫిక్స్!



సాయి దుర్గా తేజ్ తదుపరి చిత్రానికి సంబందించిన అప్డేట్ వచ్చింది. విభిన్నమైన కథలు, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన 19వ చిత్రాన్ని ప్రారంభించేందుకు రెడీ అయ్యారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ కొత్త ప్రాజెక్టును ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. సాయి దుర్గా తేజ్ నటించబోతున్న19వ చిత్రానికి తేజ కాకుమాను (ఎవయి ఖుఎబఎఅబ) దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. అనిల్ సుంకర నిర్మాత. ఓటీటీలో మంచి ఆదరణ పొందిన 'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న తేజ కాకుమానుఇప్పుడు ఈ సినిమాతో వెండితెరపై తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతున్నారు. కుటుంబ సంబంధాలు, వినోదం చుట్టూ సాగే కథలను ఆసక్తికరంగా తెరకెక్కించడంలో తేజ కనుమకు మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఆయన మెగా హీరో కోసం ఎలాంటి కథను సిద్ధం చేశారు? తేజ్‌ను ఏ తరహా పాత్రలో చూపించబోతున్నారు? అనే ఆసక్తి మెగా అభిమానుల్లో ఉంది. మరోవైపు సాయి దుర్గా తేజ్ ప్రస్తుతం నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'పైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాతో కొత్త తరహా కథను ప్రేక్షకులకు అందించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది.

'భారతీయుడు 3' వర్సెస్ 'స్పిరిట్', 'వారణాసి'..

విలక్షణ దర్శకుడు శంకర్, లోకనాయకుడు కమల్ హాసన్ కలయికలో వచ్చిన 'భారతీయుడు' సినిమాకు ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానం ఉంది. అయితే ఈ చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన 'భారతీయుడు 2' మాత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి మూడో భాగమైన 'భారతీయుడు 3'పై పడింది. రెండో భాగంతో ఎదురైన నిరాశను అధిగమించి, ఈసారి ప్రేక్షకులను మెప్పించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే, ఈ సినిమా విడుదల తేదీపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం మొదలైంది. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం, 'భారతీయుడు 3'ను వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విడుదల తేదీపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే సమయంలో పలు భారీ చిత్రాలు కూడా వేసవి సీజన్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న 'స్పిరిట్', మహేశ్ బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్. రాజమౌళి రూపొందిస్తున్న 'వారణాసి' వంటి చిత్రాల విడుదల షెడ్యూళ్లపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. వీటితో పాటు 'ఫోర్స్' అనే చిత్రం కూడా అదే సమయంలో విడుదల కానుందనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సినిమాలన్నింటి విడుదల తేదీలు, వాటి మధ్య పోటీ ఎలా ఉండబోతోందనే అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.



రూ.2500 కోట్లకు పైగా వసూళ్లు..

ఓటీటీలోకి రాబోతున్న 'అబ్సెషన్ అన్‌కట్ వెర్షన్'



ఎంవంఅశీల । హాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన హార్రర్ థ్రిల్లర్ 'అబ్సెషన్' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. కర్రీ బార్కర్ (జబతీఏ డ్ఘీతీనివతీ) దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.2,500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సినీ విశ్లేషకులను సైతం విస్మయపరిచింది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయాలను నమోదు చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది.ఈ చిత్రానికి సంబంధించిన 'అబ్సెషన్: ది ఒరిజినల్ అన్‌కట్ వెర్షన్' (ఎంవంఅశీల: ఎష్ట్రవ ఞతీఅస్త్రఅఱుశ్రీ ఖఅఎబ్ ఎవతీంఅశీల) జియో హాట్‌స్టార్ (జీఅశీనశీర్ఘుతీ) వేదికగా స్ట్రీమింగ్ కానుంది. అక్టోబర్ 30వ తేదీన సాయంత్రం 7 గంటల నుంచి ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ప్రియులు దీన్ని వీక్షించేందుకు అమితాసక్తిగా ఎదురుచూస్తున్నారు. మైఖేల్ జాన్సన్, ఇండే నవారెట్టే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్, థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతోంది.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

నేడు మాజీ సర్పంచ్ కట్టా శ్రీనివాస్

ఇంటివద్ద వైసీపీ సమావేశం

రాజోలు అక్టోబర్ 15 (సత్య దీపిక ఉదయం): రాజోలు మండల వైసీపీ అధ్యక్షులు సోంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు ఇంటివద్ద శుక్రవారం వైసీపీ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఇప్పటికే ప్రకటించిన సర్పంచ్, వార్డు అభ్యర్థుల గురించి చర్చించు నిమిత్తం శుక్రవారం ఉదయం 10 గం గంటలకు గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని సోంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వైసీపీ మండల అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో

అన్యాయం జరిగింది - కలెక్టరేట్లో జేఏసీ పిర్యాదు



రాజోలు, అక్టోబర్ 15 సత్య దీపిక ఉదయం విలేకరి : స్థానిక ఎన్నికల నేపధ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల కేటాయింపులో రాజోలు నియోజకవర్గంలో అన్యాయం జరిగిందంటూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కలక్టరేట్లో గురువారం రాజోలు నియోజ కవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు జేఏసీ నాయకులు కలెక్టరేట్లో ని జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావును కల్సి రాజోలు నియోజకవర్గంలో ఒక్క జెడ్పిటిసి సీటుతో పాటుగా ఒక్క ఎంపీపీ సీటు కూడా ఎస్సీ రిజర్వు కాకపోవ డంపై పిర్యాదు చేసినట్లు తెలిపారు రాజోలు నియోజకవర్గంలో 7 గ్రామాలు ఉన్న మామిడికుదురు మండలం ఒక్కటే ఎస్సీ మహిళ కు రిజర్వు అయ్యిందని, మిగిలిన మూడు మండలాల జెడ్పిటిసి, నాలుగు మండలాల ఎంపీపీ స్థానాల్లో ఒకటి కూడా రిజర్వు కాకపోవటంపై దర్యాప్తు చేయ్యలన్నారు. నియోజకవర్గంలో చాలా వరకు మేజర్ పంచాయతీలు ఎస్సీ రిజర్వు కాకపోవడంపై కూడా పిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు!

ఆర్ దేముడు నాయుడు సిపిఎం మండల కార్యదర్శి



అనకాపల్లి అక్టోబర్ :15 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – చీడికాడ, అక్టోబర్ 15న నక్కపల్లి లో మిట్టల్ పోర్టు నిర్మాణం కొరకు జరుగు తున్న ప్రజాభి ప్రాయ సేకరణకు వెళుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు,కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారా యణను వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అద్యక్షులు యం సత్యనారా యణతో పాటు మరి కోంత మందిని అడ్డు రోడ్డు వద్ద పోలీసులు అక్రమంగా ఆరెస్టు చేసి ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్ కు తరలిం చడాన్ని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు తీవ్రంగా ఖండించారు గురువారం కొండ్ల కొత్తూరు గ్రామంలో నిరసన చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే రైతుసంఘం జిల్లా కార్యదర్శి, ఎం.అప్పల రాజును గత మూడు రోజులుగా గృహ నిర్బంధంలో ఉంచారని తెలిపారు ప్రభుత్వ పూర్తిగా అప్రజాస్వామిక చర్యలకు పూను కుంటుందని దీనికి తగిన మూల్యం చేల్లించక తప్పదని హెచ్చరించారు అరెస్టు చేసిన వారిని, గృహ నిర్బంధంలో ఉన్న వారిని భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడం అంటే ప్రజలు అభిప్రయాలను తీసుకోవడం కోసం ప్రభుత్వ అధికారులు పెట్టిన మీటింగ్ అని అటువంటప్పుడు ప్రత్యేకంగా సిపిఎం ప్రజా సంఘాల నాయు కులను అక్రమంగా ఆరెస్టులు,చేయడం దుర్మార్గపు చర్యని పేర్కొన్నారు అక్రమ ఆరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వ గుర్తుంచుకోవాలి తెలిపారు ప్రజలు అభిప్ర యాలను తీసుకుండా ప్రజా ఉద్యమాలను అనిచి వేయాలని అనుకున్న ఏ ప్రభుత్వాలకు మనుగడ ఉండదని వెంటనే ఆరేస్టులు చేసిన వారిని గ్రుహానిర్బం ధంలో ఉంచిన వారిని విడుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణలో స్వేచ్ఛగా మాట్లాడె అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కే కన్నబాబు బినాగరాజు బి సంతోష్ సన్నిబాబు రాజులమ్మ రవణమ్మ పాల్గొన్నారు.

అమలాపురంలో నూతన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం!



అమలాపురం, అక్టోబర్ 15 (సత్య దీపిక ఉదయం విలేకరి): అంబే ద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయాన్ని అమలా పురంలో గురువారం ప్రారంభించారు. జిల్లాకు సంబందించిన పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీబావం తెలిపారు. జిల్లాలో పాత్రికేయ వృత్తి విలువలు పెంచి అందరి మన్నలను పొందాలని కుల మత వర్గ విచక్షణ లేకుండా రాజకీయాల కతీ తంగా పనిచేయాలని తీర్మానించారు . ఈ కార్యక్రమంలో పెంటా నాగ శ్రీనువాస్, సూరపురెడ్డి శ్రీరామ్, బి ఎ జె రెడ్డి బాబు, రంబాల వీరబాబు, శీలం సుబ్రహ్మణ్యం, సత్తి సత్య ప్రసాద్, కోటిపల్లి రామారావు, దేవు మహేష్, ఇళ్ల విక్రమరావు, డి వెంకటేశ్వర రావు, బి ఎల్ సూర్య, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, లీగల్ అడ్వైజర్ కన్నీడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

ఆత్మీయ సోదర సోదరీమణులారా ! అచలసంప్రదాయ సద్భక్తులారా ! మన సంప్రదాయము బృహద్వాశిష్ఠ సిద్ధాంత అచలగురు సంప్రదాయము. జన్మరాహిత్యానికి మార్గం. తపోధనులు, త్రికాలజ్ఞులగు వ్యాస వాల్మీకులు రచించిన భారత భాగవత రామాయణాలు శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా ప్రణాళికాగర్భితమైన ఆధ్యాత్మిక గ్రంథాలు, ఆధ్యాత్మిక రహస్యాలతో నిండిన గ్రంథరత్నములు. చతుర్విధ పురుషార్థములలో ధర్మమోక్షములను సాధించ డానికి పనికి వచ్చే సోపానములు. కాని పై గ్రంథములను చరిత్రరూపముగా అందరూ అర్థం చేసుకున్నారు. కాని ఆ గ్రంథాలలోని అంతరార్థములను గ్రహించలేక పోతున్నారు. పైకి కనిపించే అర్థం దశరథుని కుమారుడు రాముని చరిత్రగా స్ఫురించినా ఆ గ్రంథంలోని అంతరార్థం విచారిస్తే వివేచనా దృష్టితో పరిశీలిస్తే సాధకునికి సాకార సగుణ సంసారిక విషయాలు సాధర్మ్యంతో నిరాకార నిర్గుణ పరమాత్మ విషయాలుగా దర్శనమిస్తాయి. కర్మకాండలోని విఘ్నేశ్వరపూజ మొదలుకొని అశ్వమేధయాగం వరకూ గల యాజ్ఞిక కార్యక్రమం తంత్రం కూడా వేదాలలోని నిరాకార నిర్గుణ పరమాత్మ తత్వానికి దృశ్యీకరణమే అవుతుంది. మానవుని ముక్తిని ప్రసాదించే గ్రంథాలు అనేకం మన మహర్షులు చేత రచింపబడినవి. అందులో భారతం, భాగవతం, రామాయణం గ్రంథాలు ఆధ్యాత్మిక విజ్ఞానం అంతర్ గర్భితంగా యుండేటట్లు రచింపబడినవి. ఆధ్యాత్మికం అనగా మనసులోనే మనసుతోనే మనస్సును లేకుండా చేసుకొనుటకు తద్వారా ముక్తిని పొందుటకు నిర్ణయించినది దేవదానవ యుద్ధం అనేది శరీరంలోగల సత్త్వగుణ వృత్తులకు తామసగుణవృత్తులకు జరిగిన యుద్ధం. చాందోగ్యోపనిషత్తులో సూచించిన విధంగా శాస్త్రప్రకారం అనుసరించే సత్త్వగుణవృత్తులే దేవతలనీ, విశృంఖలంగా సంచరించే మానసిక వృత్తులే రాక్షసులనీ ఈ గుణవృత్తులకు మధ్య జరిగిన యుద్ధమే దేవదానవుల యుద్ధం అని అర్థం చేసుకోవాలి. రామాయణంలో సత్త్వగుణ వృత్తికీ, తామసిక గుణవృత్తికి జరిగే నిరంతర సంఘర్షణ వర్ణింపబడింది. చిట్టచివరికి సత్త గుణ వృత్తి జయించడమే మోక్షానికి మార్గ మని రామరావణయుద్ధం ద్వారా వాల్మీకి మనకు బోధపరిచారు. రావణబ్రహ్మ అయినప్పటికీ, మహాపండి తుడైనప్పటికీ, మనసును జయించలేక దానవుడయ్యాడు. రామయణకథకు, అందులోని పేర్లకు ఉన్న అంతరార్థములను బహిర్గతపరిస్తే అంతరార్థం బోధపడుతుంది. ఉదాహరణకు దశరథుడు అన్న నామంలో గల అర్థం ఏమిటి అనగా 'దశ' 'రథ' అనే వాక్యాలు గల దశ పది ఇంద్రియాలు అనే గుర్రాలచే కట్టబడిన రథమును నడిపేవాడు. అనగా మనస్సును జయించే సాధకుడు అని అర్థం.'

రామాయణ, భారత, భాగవతాలు మహర్షులు మనకిచ్చిన జ్ఞానపేటికలు. ఆ పేటికలను ఎవరుపడితే వారు తెరచి అపహరించకుండా గట్టితాళాలు వేశారు. అదే చరిత్ర కథా రూపం. ఆ తాళం చెవి కూడా ఆ పేటికలోనే యుంచారు. అవే గ్రంథాలలోని పేర్లు. ఆ రహస్యాలు తెలుసుకొని ఆ పేటి కలను తెరిచే కిటుకు తెలిస్తే లోపలి కథలోని బాహ్య అర్థాన్ని వదిలి, అంతర్ రహస్యమైన సత్యస్వరూపం ప్రత్యక్షమౌతుంది.

1. దేవతలు విష్ణువును వేడుకొనుట : దేవతలు రావణాది రాక్షసుల బాధలు పడలేక విష్ణువు వద్ద కేగి మొఱపెట్టుకొనగా దశకంఠ రావణుని చంపడానికి అయోధ్యనేలే దశరథునికి తాను జన్మిస్తానని తనకు సాయపడటానికి వానరులుగా జన్మించండని వారిని ఆదేశించాడు విష్ణువు. పై వాక్యములకు అంతరార్థమేమనగా దేవతలు అనగా మనలోగల దేవ సంపదకు చెందిన సాత్విక గుణమనోవృత్తులు. అవి ఏవనగా, భయం లేకుండుట, మనస్సు పరిశుద్ధంగా యుంచుట, జ్ఞానం, దానం, ఇంద్రియనిగ్రహం, నిష్కామం, సత్గ్రంథ పఠనం, తపస్సు, ఋజువర్తనం, అహింస, సత్యం పలకడం, కోసంలేకుండుట, వినయప్రవర్తనం, త్యాగం, శాంతం, ఇతరులపై నేరాలు మోపకుండుట, సంశయం, చంచలత లేకుండుట, శుచిత్వం, ద్రోహచింతలేకుండుట, తేజస్సు, ఓర్పు, ధైర్యం, దురభిమానం లేకుండుట అనే సుగుణాలకు సంబంధించిన మనోవృత్తులు పైవన్నీ దేవతలు అన్న పదానికి అర్థం. ఇవన్నీ జ్ఞానసముపార్జనకు ఉపయోగపడ్తాయి. రాక్షసులు అంటే అసురులు. మంచిని గ్రహించనివారు. మనోలని తామసగుణ వృత్తులకు సంబంధించిన డాబు, దర్పం, అహంభావం, పరుషభావం, హింస, కామం, క్రోధం, లోభం, మోహం ఇటువంటివి రాక్షసమనోవృత్తులు. **(తరువాయి భాగం రేపటి సంచికలో...)**

30 ఏళ్ల నిబద్ధతకు తగిన గుర్తింపు దక్కేనా.. మాటూరు 'కూటమి' ఎంపీటీసీ

బరిలో 'గురుస్వామి' - టిక్కెట్ రేస్‌లో లంక వెంకట సూర్యనారాయణ



అనకాపల్లి (సత్య దీపిక ఉదయం అక్టోబర్ 15): రాజకీయాలు అంటే కేవలం ఓట్ల వేట కాదు.. ఒక సిద్ధాంతం కోసం జీవితాన్ని ధారపోయడం. అనకాపల్లి జిల్లా మాటూరు గ్రామంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగుతోంది.. ఆయనే లంక వెంకట సూర్యనారాయణ (గురుస్వామి). రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 'కూటమి' (తెలుగుదేశం పార్టీ) తరఫున మాటూరు ఎంపీటీసీ బరిలో ఆయన నిలవడం స్థానిక రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. పదవుల కోసం ఎప్పుడూ పాకులాడకుండా, కేవలం పార్టీ జెండాను నమ్ముకుని నడిచిన ఓ నిజాయితీ గల సైనికుడికి ప్రజాక్షేత్రంలో లభిస్తున్న స్పందన చూస్తుంటే.. ఈ ఎన్నికల సమరం రంజుగా మారడం ఖాయమని స్పష్టమవుతోంది.సరిగ్గా ముప్పై ఏళ్ల క్రితం అంటే 1994 నుంచి తెలుగుదేశం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా అడుగుపెట్టిన ఆయన.. అప్పట్నుంచీ పార్టీకి ఒక నమ్మకమైన పిల్లర్ లా నిలబడ్డారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు వస్తాయని ఆశించలేదు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పసుపు జెండాను వదిలేయలేదు. కష్టనష్టాల్లో పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని ముందుకు నడిపిన నిజమైన నాయకుడు ఆయన. ఈ సేవా గుణం ఆయనకు ఊరకనే రాలేదు, ఆయన పూజ్య తండ్రి లంక అప్పారావు టిడిపి ఆవిర్భావ దినాల నుంచే పార్టీ కోసం అంకితమై పనిచేశారు. ఆ కాలంలోనే పాల సంఘం అధ్య క్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి, గ్రామీణ ప్రాంత పాడి రైతులకు, పేదలకు వెన్నుదైక నిలిచారు. తండ్రి ఎంతటి కఠిన పరిస్థితు ల్లోనూ విలువలతో కూడిన రాజకీయం చేశారో, అదే బాటలో కొంచెం కూడా పక్కకు జరగకుండా సూర్యనారాయణ గ్రామ ప్రజల మన్నలను అందుకుంటున్నారు. కేవలం రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక భావనతో 'గురుస్వామి'గా ఆయన మాటూరు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. గ్రామంలో ఏ చిన్న శు భకార్యమైనా, కష్టకాల మైనా ముందుండి నడిపించే పెద్ద మనిషిగా పేరు తెచ్చుకున్నారు. అర్ధరాత్రి ఎవరికి ఏ ఆపదొచ్చినా క్షణం ఆలోచించకుండా ముందుండే విశాల హృదయం ఆయన సొంతం. అందుకే ఆయనను కేవలం అభ్యర్థిగా కాకుండా.. తమ కుటుంబ సభ్యుడిగా ప్రజలు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ నన్ను నమ్మి ఎంపీటీసీగా బరిలో నిలిపినా, గ్రామీణులు ఆశీర్వ దించినా.. మాటూరును జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ఏకైక సంకల్పం అని తెలుపుతున్నారు. నా రక్తంలో చివరి బొట్టు ఉన్నంతవరకు ప్రజల సేవకే నా జీవితం అంకితం అని గురుస్వామి స్పష్టం చేశారు. స్వచ్ఛమైన కుటుంబ నేపథ్యం, ముప్పై ఏళ్ల కళంకం లేని రాజకీయ చరిత్ర, నిత్యం ప్రజల్లో ఉండే తత్వం ఉన్న లంక వెంకట సూర్యనారాయణకి ఎంపీటీసీ రేస్‌లో టిక్కెట్ ఖరారు అయ్యే అవకా శాలు ఉండడంపై కూటమి శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. మాటూరు గడ్డపై ఈసారీ పసుపు జెండా రెపరెప లాడటం ఖాయమని, గురుస్వామి ఘన విజయం సాధించడం తథ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

అమలాపురం మున్సిపల్ ఎన్నికలకు అధికారుల సన్నద్ధం మున్సిపల్ -కమిషనర్ నిర్మల్ కుమార్



అమలాపురం, అక్టోబర్ 14 (సత్య దీపిక ఉదయం విలేకరి): అమలాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాలు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమలాపురం పట్టణంలోని 36 వార్డులకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 14న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 19న నామినేషన్ల పరిశీలన, 20న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని వివరించారు. మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కోసం తొమ్మిది కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి సంబంధించి ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు కోసం ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



గోపాల్ నగర్ లో కొలువై ఉన్న శ్రీ శారదా దేవి శరన్నవరాత్రులు



యానాం అక్టోబర్ 15 సత్యదీపిక ఉదయం విలేకరి – శ్రీ యానం గోపాల్ నగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శారదాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించు కునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆర్. బాల భాస్కర ప్రభాకర సూర్యనారాయణమూర్తి బ్రహ్మత్వంలో అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు బొక్క శ్రీనివా సరావు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం శ్రీ శారదాదేవి మహిళా భజన మండలి సభ్యులు ఆలయంలో లలితా సహస్రనామ పారాయ ణంతో పాటు భక్తి గీతాలను ఆలపించారు. దీంతో ఆలయ ప్రాంగ ణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా భజన మండలి సభ్యులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

56వ శ్రీదేవి నవరాత్రి మహోత్సవములలో భాగంగా

ఘనంగా సామూహిక కుంకుమ పూజ



కాకినాడ సిటీ, సత్య దీపిక ఉదయం అక్టోబర్ 15: కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక బాదం వారి సంధి రాజాజీ వీధి నందు శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీదేవి యువజన సంఘం కమిటీ ఆర్గనైజర్ కె.ఎస్ .వి.జెసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో. 56వ శ్రీదేవి నవరాత్రి మహోత్సవములలో భాగంగా అక్టోబర్ 15తేదీన మంగళవారం రాత్రి 7గంటల నుంచి సామూహిక కుంకుమ పూజ. ఘనంగా జరిగినది . తాళ్లూరి బాబురావు దంపతులు చే అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజ నిర్వహించారు. అక్టోబర్ 16వ తేదీన శు క్రవారం నాడు సాయంత్రం 6 గంటల నుంచి ఘనంగా విద్యార్థు లుచే సరస్వతీ పూజ కార్యక్రమం జరుగుతున్నదనీ విద్యార్థులు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని . ఈ కార్యక్ర మమునకు ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే హాజరై. విద్యార్థులుకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తారని కమిటీ సభ్యులు పత్రికా పూర్వకంగా మాట్లాడుతూ పేర్కొన్నారు. కె ఎస్ వి జె సుబ్రహ్మ ణ్యం, బి.అక్కు నాయుడు, కె ఎస్ ఆనందరావు, టి. నారాయణరావు మరియు తదితర ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి

జి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం



కొత్తపేట, అక్టోబరు 15 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు చర్యలపై, ఈ రోజు కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి.సత్యనారాయణ,కొత్తపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, ఎస్.మురళి మోహన్ వారు సంయుక్తంగా రెవిన్యూ డివిజనల్ వారి కార్యాలయం, కొత్తపేట నందు వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సమీక్షించి, సమస్యాత్మక మరియు సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట వారు సూచించారు. ఈ సమావేశానికి కొత్తపేట డివిజన్ పరిధిలోని అందరూ తహశీల్దార్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు హాజరయ్యారు. అధికారులు అందరూ చైతన్య వంతంగా వ్యవహరించాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యం: అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, అక్టోబర్ 15 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – అనకాపల్లి జిల్లాలో త్వరలో జరగనున్న పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికలను నూరు శాతం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు శాఖ ధ్యేయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, సబ్ డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: సెన్సిటివ్ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా జిల్లాలోని హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్ ప్రాంతాలను గుర్తించి, గత ఎన్నికల్లో జరిగిన నేరాలు, ఘర్షణల చరిత్ర ఆధారంగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి.

రౌడీషీటర్లపై బైండోవర్లు: సమస్యాత్మక వ్యక్తులు, పాత నేరస్థులు, రౌడీషీటర్లపై ఎవరినీ మినహాయించకుండా వెంటనే బైండోవర్ చర్యలు తీసుకోవాలి. ఎన్‌బీడబ్ల్యూల (ఎన్బిడబల్యుఎస్ అమలు: పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారంట్లను (ఎన్బిడబల్యుఎస్) త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలి. ఆయుధాల డిపాజిట్: లైసెన్స్డ్ ఆయుధాలను వెంటనే పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయించాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంపు: ఎంసీసీ (ఎంసీసీ) నిబంధనలకు అనుగుణంగా విగ్రహాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించడం లేదా కప్పివేయడం చేయాలి; తనిఖీలను విస్తృతం చేసి పోలీసు పహారా కంటికి కనిపించేలా (విశిబిల్ పోలీసింగ్) పెంచాలి. తక్షణ స్పందన: ఎన్నికల విధుల్లో పూర్తి అధికారాలు ఉంటాయని, ఏవైనా సంఘటనలు జరిగితే ఉన్నతాధికారుల ఆదేశాల కోసం వేచిచూడకుండా తక్షణమే చట్టప్రకారం బాధ్యులపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పాటించాల్సిన కీలక నిబంధనలు – ఉల్లంఘిస్తే చర్యలు: ర్యాలీల సమన్వయం: వేర్వేరు పార్టీల అభ్యర్థులు ఒకే సమయంలో, ఒకే మార్గంలో ర్యాలీలు నిర్వహించరాదు. ముందస్తు సమాచారం అందించి నిర్దేశించిన సమయాల్లోనే వెళ్లాలి. ఘర్షణలకు దిగితే అల్లర్లు (రిఓటింగ్), ప్రభుత్వ విధులకు ఆటంకం కింద తక్షణమే అరెస్ట్ చేస్తారు.

48 గంటల ముందే అనుమతి తప్పనిసరి: సభలు, ర్యాలీలు, రోడ్ షోలకు 48 గంటల ముందే పోలీసు అనుమతి పొందాలి. ప్రచార వాహనాలకు పాస్ తప్పనిసరి. అనుమతి లేని వాహనాలను ఎన్నికలు ముగిసే వరకు సీజ్ చేస్తారు.

మైకుల వినియోగ పరిమితులు: ఉదయం 06:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు మాత్రమే మైకులు వాడాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాల వద్ద (సైలెంట్ జోన్లు) మైకులు నిషిద్ధం. ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్స్, వాహనాలు సీజ్ చేయబడతాయి.

లిప్రలోభాలపై ఉక్కుపాదం (నగదు, మద్యం పంపిణీ): ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, నగదు, బహుమతులు పంపిణీ చేయడం తీవ్రమైన నేరం. పట్టుబడితే ఎన్నికల కమిషన్‌కు నివేదించి అభ్యర్థి త్వాన్ని రద్దు (అనర్హత వేటు) చేయిస్తారు. అక్రమ రవాణా దారులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తారు.

రూ.50,000 పైబడి నగదు రవాణాపై ఆంక్షలు: సరైన ఆధారాలు, పత్రాలు లేకుండా రూ.50,000 కంటే ఎక్కువ నగదు గానీ, విలువైన వస్తువులు గానీ రవాణా చేస్తే తనిఖీల్లో సీజ్ చేస్తారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, విద్వేషాలపై నిఘా: వ్యక్తిగత దూషణలు, కుల-మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్, మార్ఫింగ్ ఫోటోలు ప్రచారం చేస్తే ఐటీ చట్టం, సైబర్ క్రైమ్ కింద పోస్ట్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్‌లపైనా కఠిన కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తారు. ఆస్తుల ధ్వంసం -- ఫ్లెక్సీల నిబంధనలు: ఫ్లెక్సీలు చించడం, దౌర్జన్యాలకు పాల్పడటం నేరం. అనుమతి లేకుండా ప్రైవేట్ ఇళ్లపై, ప్రభుత్వ ఆస్తులపై ప్రచార సామగ్రి ఏర్పాటు చేస్తే పబ్లిక్ ప్రాపర్టీ డిఫేస్‌మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, ఆ ఖర్చును అభ్యర్థి ఖాతాలో చేరుస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు మన గ్రామాలు, పట్టణాల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. ఎన్నికలను పండుగ వాతావరణంలో, పూర్తి బాధ్యతాయుతంగా నిర్వహించుకుందాం. గెలవాలనే కసితో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే జీవితాంతం మాయని మచ్చలా క్రిమినల్ కేసులు నమోదవుతాయి. ఓటర్లు ఎటువంటి భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. తుహిన్ సిన్హా, జిల్లా ఎస్పీ, అనకాపల్లి సమాచారం ఫిర్యాదుల కోసం: ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, డబ్బు/మద్యం పంపిణీ, ఓటర్లను బెదిరించడం వంటి సంఘటనలపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు: 100 / 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చుని తెలిపారు

స్థానిక ఎన్నికల్లో యువతరం చైతన్యం తీసుకురావాలి

కులమతాలు, ప్రలోభాలకు అతీతంగా అభ్యర్థుల సేవాభావం, నిజాయితీని పరిశీలించి ఓటు వేయాలి: సతీష్ వీరంశెట్టి



అమలాపురం, అక్టోబర్ 15 (సత్యదీపిక ఉదయం విలేకరి): స్థానిక ఎన్నికల్లో యువతరం చైతన్యం తీసుకువచ్చి, ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని కోనసీమ ఆహారనిధి ఫౌండర్, సామాజిక కార్యకర్త సతీష్ వీరంశెట్టి పిలుపునిచ్చారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు ప్రజల నిత్యజీవిత సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తాయని సతీష్ వీరంశెట్టి తెలిపారు. రహదారులు, తాగునీరు, వీధి దీపాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. అందువల్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించే ముందు అభ్యర్థుల గురించి ఆలోచించి, వివేకంతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కులం, మతం, మద్యం, విందులు వంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా అభ్యర్థి వ్యక్తిత్వం, సేవాభావం, ప్రజల పట్ల బాధ్యతను పరిశీలించాలని కోరారు. పార్టీ జెండాకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించాలనే నిబద్ధత కలిగిన వ్యక్తులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఐదేళ్ల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులకు నిజాయితీతో పాటు పనులు చేయించగల సామర్థ్యం, నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని అన్నారు. గ్రామాలు, వార్డులకు కేటాయించిన నిధులు ఎక్కడ, ఎలా ఖర్చు చేశారో ప్రజలకు వివరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని తెలిపారు. విద్య, అనుభవం, పరిపాలనా అవగాహనతో పాటు స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్నవారు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అభిప్రాయపడ్డారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేసినప్పుడు స్పందించి, ఫోన్‌లో అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపే ప్రజాప్రతి నిధులను ఎన్నుకోవాలని సూచించారు. కులం, మతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించాలనే దృక్పథం నాయకుల్లో ఉండాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రతిరోజూ కలవడం సాధ్యం కాకపోయినా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులను స్థానిక సమస్యలపై తరచూ ప్రశ్నించి జవాబుదారీతనాన్ని కోరవచ్చని తెలిపారు. అందుకే స్థానిక ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు ప్రజల భవిష్యత్తుకు కీలకమని అన్నారు. “ఓటు అమ్మకానికి కాదు.. భవిష్యత్తు కోసం. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడాలంటే అభ్యర్థుల గురించి పూర్తిగా తెలుసుకుని, బాధ్యతాయుతంగా ఓటు వేయాలి” అని సతీష్ వీరంశెట్టి పిలుపునిచ్చారు.

స్పందనకు అభినందన వందనం! మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన డ్రైనేజీ కాంట్రాక్టర్

సత్యదీపిక ఉదయం వార్తకు సానుకూల స్పందన

కొత్తపేట, అక్టోబరు 15 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి): సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన వార్తకు సానుకూల స్పందన లభించింది. బాధిత మహిళకు అండగా నిలిచిన కాంట్రాక్టర్ తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తపేట మండలం కమ్మిరెడ్డిపాలెం సమీపంలో డ్రైనేజీ నిర్మాణ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వేమవరపు జయలక్ష్మి గాయపడిన ఘటనపై ఈ నెల 14న ‘కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. మహిళకు గాయాలు’ అనే శీర్షికతో సత్యదీపిక ఉదయం దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్తపై వెంటనే స్పందించిన డ్రైనేజీ నిర్మాణ కాంట్రాక్టర్ బాధిత మహిళ పట్ల సానుకూలంగా వ్యవహరించడం ఊరటనిచ్చింది. సమస్యను గుర్తించి, మానవతా దృక్పథంతో స్పందించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాదు.. వాటిపై బాధ్యతాయుతమైన స్పందనకు వేదిక కావడం కూడా జర్నలిజం గొప్పతనం. బాధితురాలి సమస్యపై ప్రచురితమైన వార్తకు స్పందించి మానవత్వాన్ని చాటిన కాంట్రాక్టర్‌కు సత్యదీపిక ఉదయం దినపత్రిక యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు, వందనాలు తెలియజేస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇలాంటి సానుకూల స్పందనలు మరింత పెరగాలని, ప్రజలు-అధికారులు-నిర్మాణ సంస్థల మధ్య బాధ్యతాయుతమైన సమన్వయం కొనసాగాలని సత్యదీపిక ఉదయం ఆకాంక్షిస్తోంది.

మున్సిపల్ ఎన్నికల్లో 33వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి: ఆజాద్ నాగ సుధ కొండ

13 ఏళ్ల పార్టీ సేవకు గుర్తింపు ఇవ్వండి



అమలాపురం, అక్టోబర్ 15 (సత్యదీపిక ఉదయం విలేకరి): గత 13 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా, నాయకుడిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న తనకు 2026 మున్సిపల్ ఎన్నికల్లో అమలాపురం మున్సిపాలిటీ 33వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆజాద్ నాగ సుధ కొండ పార్టీ నాయకత్వాన్ని కోరారు. అమలాపురం పట్టణంలోని దుడ్డువారి అగ్రహారానికి చెందిన యల్లమిల్లి నాగ సుధ కొండలరావు (ఆజాద్ నాగ సుధ కొండ) తన 13 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నానని తెలిపారు. 2014లో మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున అభ్యర్థిని నిలబెట్టి ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రజాస్వామ్యబద్ధమైన పోటీకి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఆజాద్ ఫౌండేషన్ ద్వారా పలువురికి రక్తదానం అందించడంలో సహకరిం చడంతో పాటు, కోవిడ్ సమయంలో ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రజలకు అండగా నిలిచినట్లు వివరించారు. కోనసీమ రైల్వే లైన్ సాధన కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు, అమలాపురం బైపాస్ రోడ్డు నుంచి శుభ కలశం ప్రాంతం వరకు రహదారుల సమస్యలు, ఇతర స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసినట్లు తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా ఒంటరిగా పోటీ చేసి, ఓటర్లకు డబ్బులు పంచకుండా 143 ఓట్లు సాధించినట్లు గుర్తుచేశారు. పార్టీ ప్రస్థానంలో యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడి స్థాయి వరకు బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించిందని చెప్పారు. అయితే, ఇప్పటివరకు వ్యక్తిగత ప్రయోజనాల కోసం నామినేటెడ్ పదవులు లేదా దేవస్థాన పదవులను ఆశించకుండా పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చినట్లు పేర్కొన్నారు. 2026 మున్సిపల్ ఎన్నికల్లో తన సొంత వార్డు అయిన 33వ వార్డు జనరల్ కేటగిరీకి కేటాయించబడిన నేపథ్యంలో, బీజేపీ తరఫున కూటమి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని పార్టీ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులతో పాటు కూటమి పెద్దలకు విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలు తనకు మద్దతుగా నిలుస్తున్నారని, అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని కూడా కోరుతున్నారని తెలిపారు. అయినప్పటికీ, పార్టీ పట్ల తనకున్న నిబద్ధతతో పార్టీ నాయకత్వం తన సేవలను గుర్తించి న్యాయం చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నదే తన అభిప్రాయమని స్పష్టం చేశారు. లిలి“పదవుల కోసం కాదు -- ప్రజాసేవ కోసం. స్వార్థం కోసం కాదు -- పార్టీ సిద్ధాంతాల కోసం. గుర్తింపు కోసం కాదు -- ప్రజల సమస్యల పరిష్కారం కోసం”లిలి అనే నినాదంతో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నానని ఆజాద్ నాగ సుధ కొండ తెలిపారు. గత 13 సంవత్సరాలుగా పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను గుర్తించి 33వ వార్డు నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని మరోసారి కోరారు.









వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని

సందర్శించిన కాళేశ్వరం మల్టీజోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా


8లో

పువ్వుల సాగుతో రైతుల జీవితాల్లో

సిరుల పంట

- ముందస్తు ప్రణాళికతో చేపట్టిన పువ్వుల సాగు అభినందనీయం - ఒక ఎకరంలో పువ్వుల సాగుకు కేవలం 35 నుంచి 40 వేల వరకు మాత్రమే ఖర్చు - మార్కెట్లో విక్రయిస్తే దాదాపు 5 టన్నుల వరకు దిగుబడి వచ్చి రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం - జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

జిల్లాలో ఉద్యాన పంటల సాగుతో రైతులు ఆర్థికంగా బలపడాలని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించేందుకు పువ్వుల సాగు ఎంతో లాభదాయకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.గురువారం మావల మండలం బట్టిసావర్గం శివారులో రైతు బొమ్మల స్వామికి చెందిన పువ్వుల తోటను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మిగితా...8లో

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు

పాటించాలి

- అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. - జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 15, సత్య దీపిక ఉదయం: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో



చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు.గురువారం బెల్లంపల్లి పట్టణంలోని 17, 18వ వార్డుల్లో ఆయన ఆకస్మికంగా పర్యటించి అభివృద్ధి పనులు, నిర్మాణ కార్యకలాపాలను పరిశీలించారు. 18వ వార్డులో సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

(మిగితా...8లో)

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు వేగవంతమైన చర్యలు

- 2,009.23 ఎకరాల భూమి సేకరణకు ప్రతిపాదనలు - 2,004.31 ఎకరాలకు నోటిఫైడ్ పీఎన్ జారీ

ఆదిలాబాద్ టౌన్,అక్టోబర్15,సత్యదీపిక ఉదయం



ఆదిలాబాద్‌లో సంయుక్త వినియోగ (జాయింట్ యూజర్) విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విమానాశ్రయం కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,004.31 ఎకరాలకు సంబంధించి నోటిఫైడ్ పీఎన్ జారీ చేసినట్లు వెల్లడించారు.గ్రామాల వారీగా భూసేకరణ వివరాలు ఇలా ఉన్నాయి. అర్లి-బి గ్రామంలో 160.32 ఎకరాలు, కచ్‌కంటి గ్రామంలో 29.19 ఎకరాలు, టాక్లి గ్రామంలో 5.20 ఎకరాలు, అనుకుంట గ్రామంలో 878.13 ఎకరాలకు పూర్తిస్థాయిలో నోటిఫైడ్ పీఎన్ జారీ చేశారు. నిషాన్‌ఘాట్ గ్రామంలో ప్రతిపాదిత 430.09 ఎకరాలకు గాను 428.16 ఎకరాలకు, ఖానాపూర్‌లో 288.14 ఎకరాలకు గాను 288.13 ఎకరాలకు నోటిఫైడ్ పీఎన్ జారీ చేశారు.ఆదిలాబాద్ గ్రామంలో 216.36 ఎకరాలకు గాను 213.38 ఎకరాలకు సంబంధించి ప్రక్రియ పూర్తయింది.మొత్తం ప్రతిపాదిత భూమిలో దాదాపు పూర్తి విస్తీర్ణానికి సంబంధించి నోటిఫైడ్ పీఎన్ జారీ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. మిగిలిన భూమికి సంబంధించిన ప్రక్రియను సైతం నిబంధనల మేరకు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో రవాణా సదుపాయాలు మెరుగుపడటంతో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, పర్యాటక రంగ విస్తరణకు మరింత అవకాశం కలుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో

జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భూ భారతి పోర్టల్‌లోని పాస్‌బుక్ డేటా సవరణ సేవపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోర్టల్‌లో పాస్‌బుక్ డేటా



సవరణకు సంబంధించిన విధివిధానాలు, దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, జీ.ఓ. నంబర్ 59, 76 లకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన క్షేత్రస్థాయి విచారణలు, పరిశీలనలు పూర్తి చేసి, సంబంధిత రికార్డులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు, దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హమైన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి సూపరింటెండెంట్, డి సూపరింటెండెంట్, ఎఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసు త్యాగాల, సేవల

- ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలకు ఆహ్వానం


8లో

భూసమస్యలకు

శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాదు బ్యూరో,సత్యదీపిక ఉదయం :

రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తాంసి మండలం బండల్ నాగాపూర్ గ్రామంలో భూభారతి, రీ-సర్వే పనులను అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ తో కలిసి ఆయన స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో భూ రీ-సర్వే పనులు వేగవంతంగా



జరుగుతున్నాయని, దీనివల్ల రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన 11 రోవర్లతో పాటు, జిల్లా ఫండ్ నుంచి మరో 8 రోవర్లను కొనుగోలు చేసి మండల సర్వేయర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా క్యాడస్ట్రల్ మ్యాప్స్ ఉన్నవి, లేనివి కలిపి మొత్తం 78 గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ రీ-సర్వే ద్వారా కుటుంబ గొడవలు, చుట్టుపట్టదారి వివాదాలు, నక్షాబాట తగాదాలు పూర్తిగా తొలగిపోతాయని, 'భూదార్ కార్డు' (ల్యాండ్ పార్సెల్ మ్యాప్) ద్వారా భూ సమస్యలకు శాశ్వత మోక్షం కలుగుతుందన్నారు.యాసంగి సాగుపై రైతులకు పలు కీలక సూచనలు చేస్తూ, సోయాబీన్ పంట తొలగింపు తర్వాత రైతులు ఎక్కువ కాలం తీసుకునే జొన్న పంట వైపు వెళ్లకుండా, తక్కువ కాలపరిమితి కలిగిన శెనగ, పెసర్లు, మినుములు, నువ్వులు వంటి తక్కువ నీటి వనరులు సరిపోయే పంటలను సాగు చేయాలని సూచించారు. దీనివల్ల పొలం ఖాళీగా ఉండటమే కాకుండా, పంట నష్టాల నుంచి రక్షణ ఉంటుందన్నారు. అలాగే నీటి సౌకర్యం, డ్రిప్/స్ప్రింకర్లు ఉన్న రైతులు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలైన బంతి పూలు, టమాట లాంటి వాటిని సాగు చేస్తే ప్రభుత్వం నుంచి తగిన సబ్సిడీలు అందడంతో పాటు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రగతిశీల రైతులు ఈ పంట మార్పిడిని స్వాగతించాలని కోరారు.అనంతరం గ్రామంలోని రామాలయంలో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన దుర్గామాత ప్రతిమను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ రీ సర్వే పరిశీలనలో ల్యాండ్ ఏడీ సర్వే ప్రభాకర్, తహసిల్దార్ మధుసూదన్, గ్రామస్థులు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతలో

ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దు

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాదు బ్యూరో,సత్యదీపిక ఉదయం



రిమ్స్ ఆసుపత్రిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, రోడ్లు, భవనాల నిర్మాణాలు, మరమ్మతులు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. గురువారం రిమ్స్ ఆసుపత్రితో కొనసాగుతున్న అభివృద్ధి పనులను, కొత్తబ్లాక్ నిర్మాణాలను, మరమ్మత్తు పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో రిమ్స్ డైరెక్టర్ చాంబర్లో అధికారులతో సమీక్షించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టెండర్లలో బిడ్లు తక్కువకు వేసినప్పటికీ పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. ఎంబీఎస్ గైడ్‌లైన్స్ ప్రకారం కన్సల్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షించి, నిర్దేశిత 13-14 శాతం ప్రాఫిట్ మినహాయించి నాణ్యమైన పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా లోపాలు లేదా గ్యాప్స్ ఉంటే, వాటిని వెంటనే గుర్తించి మరింత పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను అప్రమత్తం చేశారు. కొత్తబ్లాక్, ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అటెండెండ్లు, రోగుల సౌకర్యార్థం వాషింగ్ ఏరియాలు, డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. డస్ట్ బిన్లు, వాషింగ్ బేసిన్లు సక్రమంగా వాడకపోతే లేదా పరిశుభ్రత లోపిస్తే సంబంధిత ఏజెన్సీలకు, సెక్యూరిటీ గార్డులకు తక్షణమే జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన బుక్స్ ప్రింట్ అయ్యాయని, త్వరలో క్షేత్రస్థాయిలో జరిమానాల అమలు ప్రారంభమవుతుందని తెలిపారు.ఎసిఎల్‌బి, నావిగేషన్, ఇతర అధికారుల బృందాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలిస్తూనే ఉంటాయని, లోపాలుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కొత్తబ్లాక్ ప్రాంతంలో ఇప్పటికే ఎంఎన్ఐసీయూ సేవలు ప్రారంభించామని, ఈ బ్లాక్‌కు సంబంధించి శానిటేషన్ అన్ని రకాలుగా మెరుగ్గా ఉండాలని సూచించారు. త్వరలోనే దీనిపై మరోసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి తదుపరి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని, పనుల్లో నాణ్యతను పరిశీలించేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆయన పునరుద్ఘాటించారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూ కొలతల సర్వే శాఖలో సర్వేయర్ గా పని చేస్తున్న గోవింద్ ను కలెక్టర్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ తనిఖీలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వివిధ విభాగాల వైద్యులు, రోడ్లు భవనల శాఖ ఈఈ రమేష్, పంచాయతీ రాజ్, మున్సిపల్, జి.ఎం.ఎస్.సి.డి ల ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

సిఎంఆర్ డెలివరీ

సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల,అక్టోబర్ 15, సత్యదీపిక ఉదయం :



జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు సిఎంఆర్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వేణుగోపాల్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం డెలివరీలలో వెనుకబడిన మిల్లులు తమ పని తీరును మెరుగుపరుచుకొని, బియ్యం అప్పగింతలను వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని మిల్లులు నిర్దేశిత లక్ష్యాల సాధనలో జాప్యం చేస్తున్నాయని, పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ బియ్యం డెలివరీలను తక్షణమే వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సిఎంఆర్ బియ్యం లక్ష్యాల సాధనలో ఆలస్యం జరగకుండా మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను

త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మచిర్యాల,అక్టోబర్ 15,సత్యదీపిక ఉదయం :



మండల తహసిల్దార్ కార్యాలయాలలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తహసిల్దార్, సిబ్బందితో పలు రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలు ధృవీకరణ పత్రాల కోసం నిరీక్షించకుండా పెండింగ్ సర్టిఫికెట్ల మంజూరుకు

(మిగితా...8లో)

పోలీసు త్యాగాల, సేవల

- ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్స్ పోటీలకు ఆహ్వానం.

గోదావరిఖని, అక్టోబర్15, సత్య దీపిక ఉదయం



పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ల కోసం ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో, సమాజ రక్షణలో విధి నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోలీసుల త్యాగాలు, సేవలు, విధి నిర్వహణలో వారి ప్రతిభను ప్రతిబింబించే విధంగా ఫోటోలు, షార్ట్ ఫిల్మ్స్ రూపొందించాలని సూచించారు.ఆసక్తి గల వారు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలు మరియు మూడు నిమిషాలకు మించని ఒక షార్ట్ ఫిలింను ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ (ఎస్ ఐ బి) కార్యాలయంలో సమర్పించాలి. ఫోటోలు 10 ఐ 8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిలింను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వ్యక్తిగత వివరాలతో సమర్పించాలి.కమీషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ ఫోటోలు, మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్స్‌ను రాష్ట్రస్థాయి పోటీలకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు సీపీ తెలిపారు.యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసుల సేవలు, త్యాగాలను సమాజానికి చాటిచెప్పే విధంగా తమ ప్రతిభను ప్రదర్శించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు.అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, సూపరింటెండెంట్లు, సంబంధిత సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఫైళ్ల పురోగతిపై విభాగాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఫైలును గడువులోగా పరిష్కరించాలని, కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని తెలిపారు. కార్యాలయ ఫైల్స్, రికార్డులను పక్కాగా నిర్వహించాలని, రికార్డుల భద్రత, నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి విభాగం సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు బస్సు ట్రిప్పులు పెంచండి

లోకేశ్వరం,అక్టోబర్ 15, సత్య దీపిక ఉదయం న్యూస్

లోకేశ్వరంమండలం భామ్ని(కే),నగర్,గ్రామాల సర్పంచులు షాపురం రాణి రాజు బుచ్చన్న,లు బైంసా డిపో మేనేజర్



హరిప్రసాద్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.గడ్చంద, బామ్ని(కే)బస్సు ట్రిప్పులు తగ్గించడం కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఎధావిధిగా పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారని తెలిపారు.

పద్మల్పూరి కాకోభాయీ ఆదివాసుల జెండా విస్మరణ

దండేపల్లి ,అక్టోబర్15, సత్యదీపిక ఉదయం

దండేపల్లి మండలంలోని గుడి రేవు గ్రామంలో పద్మల్పూరి కాకోభాయీఆలయంలో ఆదివాసులు గురువారం దసరా పండుగ జెండా కార్యక్రమం నిర్వహించారు, ఉమ్మడి జిల్లా నలు ప్రాంతల నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమా నికి సరిపడ పూజ సామాగ్రి, బోజన సౌకర్యం కు సహకరించిన జిల్లా కాంగ్రెస్ నేత మంతెన జగన్మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీ జి జి సి సి మాజీ చైర్మెన్ కోట్నాక తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ కుంరం హనుమంతరావు, మెస్రం రమేశ్, కనక జంగు, పెంద్రం శ్రీనివాస్, మార్డుకోల్ల సంతోష్,లు పాల్గొన్నారు,



వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన కాళేశ్వరం మల్టీజోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా

అదిలాబాదు బ్యూరో, సత్యదీపిక ఉదయం



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని కాళేశ్వరం మల్టీజోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు.జిల్లా ఎస్పీ నితికా పంత్ పుష్పగుచ్ఛం అందించి డీఐజీకి ఘన స్వాగతం పలికారు.అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యాలయ ఆవరణను పరిశీలించిన ఆయన, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా,పచ్చదనంతో, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డిసిఆర్‌బి) కార్యాలయాన్ని తనిఖీ చేసి,నేరాల రికార్డులు,కేసుల వివరాలు,నేరస్థుల డేటా,పెండింగ్ కేసులకు సంబంధించిన రికార్డులు,రిజిస్టర్లు, ఫైళ్ల నిర్వహణను పరిశీలించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏ&బి సెక్షన్లు, ఫింగర్‌ప్రింట్,డి4సి, కమాండ్ కంట్రోల్ విభాగాలను తనిఖీ చేసి,ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న రికార్డులు,రిజిస్టర్లు, ఫైళ్లు,సిబ్బంది విధుల నిర్వహణ, కార్యాలయ పనితీరును పరిశీలించారు. రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు నవీకరించి భద్రపరచాలని అధికారులకు సూచించారు. "పోలీస్ శాఖ సమర్థవంతమైన పనితీరుకు ఖచ్చితమైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకం" అని డీఐజీ పేర్కొన్నారు. కేసులు,నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేసి, అవసరమైనప్పుడు తక్షణమే అందుబాటులో ఉండేలా డేటాను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ డేటా నిర్వహణ, రికార్డుల నవీకరణలో నాణ్యత, ఖచ్చితత్వాన్ని పాటించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిశుభ్రత, క్రమశిక్షణ,ఫైళ్లు మరియు రికార్డుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సిబ్బంది తమకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని డీఐజీ సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయ విభాగాల పనితీరును సమీక్షించి, పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఉచిత పోలీస్ నియామక శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న 160 మంది అభ్యర్థులతో డీఐజీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడి,వారి శిక్షణ,సన్నద్ధతకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకుని,పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ,ఏఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్),డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

పువ్వుల సాగుతో రైతుల జీవితాల్లో సిరుల పంట

- ముందస్తు ప్రణాళికతో చేపట్టిన పువ్వుల సాగు అభినందనీయం - ఒక ఎకరంలో పువ్వుల సాగుకు కేవలం 35 నుంచి 40 వేల వరకు మాత్రమే ఖర్చు - మార్కెట్లో విక్రయిస్తే దాదాపు 5 టన్నుల వరకు దిగుబడి వచ్చి రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మొదటి పేజీ తరువాయి...



ఈ ఎల్నీనో సమయంలో పంట మార్పిడి విధానంపై జూన్, జులై మాసాల్లో గ్రామసభల్లో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించామని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ తోటలో ఎటువంటి పంట నష్టాలు లేకుండా మంచి దిగుబడి రావడమే కాకుండా, అయోధ్య నుంచి వచ్చిన ప్రత్యేక ఆర్డర్ల మేరకు అక్కడికి ఫార్వర్డ్ లింకేజీ ద్వారా పువ్వులు ఎగుమతి అవుతుండటం విశేషమన్నారు. ఒక ఎకరంలో పువ్వుల సాగుకు కేవలం 35 నుంచి 40 వేల వరకు మాత్రమే ఖర్చు అవుతుందని, మార్కెట్లో విక్రయిస్తే దాదాపు 5 టన్నుల వరకు దిగుబడి వచ్చి రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ నీటి వినియోగం కోసం స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కూడా కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత అక్టోబర్ ఎండల తీవ్రత దృష్ట్యా, సోయాబీన్ హార్వెస్ట్ పూర్తయిన తర్వాత రైతులు వేరుశనగ, మినుము, నువ్వులు వంటి తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటల వైపు మళ్లాలని సూచించారు. పత్తి తీసిన వెంటనే మళ్లీ జొన్న లేదా పత్తి భూమిలో అదే పద్ధతి కొనసాగిస్తే మార్చి, ఏప్రిల్ వరకు ఇబ్బందులు తలెత్తుతాయని, కాబట్టి ప్రత్యామ్నాయ స్వల్పకాలిక పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సందీప్, తలమడుగు తహసిల్దార్ రాజ్ మోహన్, కజ్జెర్ల, బట్టిసావర్గం సర్పంచులు నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల ఉద్యానవన అధికారి క్రాంతి, అధికారులు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి - జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య.



మొదటి పేజీ తరువాయి...

అనంతరం 17వ వార్డులో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి, సంబంధిత వివరాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనధికార నిర్మాణానికి ఇంటి నంబరు కేటాయింపు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే, సంబంధిత వివరాలను తొలగించేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళిక నిబంధనల అమలుపై నిరంతరం నిఘా ఉంచాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు క్రమబద్ధమైన పట్టణాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బెల్లంపల్లి ఈఆర్ఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించాలని, అనర్హుల వివరాలు లేకుండా పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి- టీబీఎన్‌టీయూసీ నాయకుడు గద్దల నారాయణ

మంచిర్యాల,అక్టోబర్ 15, సత్య దీపిక ఉదయం:

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-7 గనిపై గురువారం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీబీఎన్‌టీయూసీ) ఫిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గని కార్మికులు యూనియన్‌లో చేరగా, వారికి నాయకులు యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఆర్‌కే-7 ఫిట్ సెక్రటరీగా పెగడి శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలుగా సీహెచ్ హర్షిత్, కే లక్ష్మణ్, ఏరియా అధ్యక్షుడిగా రఘుపతిని ఎన్నుకున్నారు. టీబీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, ఎస్సీసీఎల్‌యూ ఉపాధ్యక్షుడు గద్దల నారాయణ సమక్షంలో నూతన నాయకత్వాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా గద్దల నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నాయకులు కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. కార్మికులకు అండగా నిలుస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో సింగరేణి సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడేందుకు కృషి చేశారని, పారదర్శక నియామకాల ద్వారా సుమారు 40 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో లాభాల వాటా 10 శాతం నుంచి ప్రస్తుతం 34 శాతానికి చేరిందని, ఇందులో చంద్రబాబు నాయుడు కృషి ఉందని సమావేశంలో వివరించారు. అలాగే భవిష్యత్తులో కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, 12వ వేజ్‌బోర్డు అమలు, ఆదాయపు పన్ను రద్దు, సొంతింటి పథకం, మారుపేర్ల సమస్య పరిష్కారం, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ల పెంపు, సీపీఎంఆర్ఎస్ కింద కార్మికులు, అధికారులకు రూ.25 లక్షల చెల్లింపు, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ రోజునే టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపు వంటి పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టీబీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీసీఎల్‌యూ ప్రధాన కార్యదర్శి మనీరామ్ సింగ్, గద్దల నారాయణ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రఘుపతి, కే లక్ష్మణ్, హర్షిత్ రెడ్డి, పెగడి శ్రీనివాస్, ఎన్. పుల్లయ్య, పుల్లూరి పోశం, ఎస్‌కే అస్గర్ భాష తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోబోటిక్ సర్జరీతో యూరెటర్లో ఏర్పడిన సంకుచిత మార్గానికి చికిత్స

మంచిర్యాల,అక్టోబర్15,సత్యదీపిక ఉదయం :

మూత్రం తగ్గిపోవడానికి కారణమైన డిస్టల్ యూరెటరిక్ సంకుచిత మార్గానికి రోబోటిక్ సర్జరీతో విజయవంతంగా చికిత్స చేయడం జరిగిందని యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ యూరాలజిస్టు,ఆండ్రాలజిస్ట్,యూరో –అంకాటజిస్ట్,రోబోటిక్



& రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.యశస్వీ రెడ్డి పర్యవేక్షణలో చికిత్సను అందించారు.గురువారం నార్తన్ ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.మంచిర్యాలకు చెందిన 25యేళ్ళ యువతికి కుడివైపు నడుము నొప్పి,మూత్రం తగ్గిపోవడం,కింది భాగంలో ఆడపాదడపా నొప్పి, మూత్ర సంబంధిత సమస్యలు రాగా మలక్‌పేట్ లోని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా కుడి వైపు డిస్టల్ యూరెటరిక్ స్ట్రక్చర్ ఉన్నట్లు గుర్తించామని,రోబోటిక్ సర్జరీ ద్వారా ఆమెకు చికిత్సను విజయవంతంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు.నడుము నొప్పి,మూత్రం తగ్గిపోవడం,పదే పదే మూత్ర సంబంధిత సమస్యలు రావడం వంటి లక్షణాలు కనిపించినట్లైతే నిర్లక్ష్యం చేయకూడదని,సకాలంలో యూరాలజీ పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను గుర్తించి తగిన చికిత్స చేయడం జరుగుతుందని యూరాలజీ వైద్యులు,సమగ్ర పెరి-ఆపరేటివ్ కేర్ అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి,ఆసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్ నియామకం

మంచిర్యాల, అక్టోబర్ 15, సత్య దీపిక ఉదయం:

బీజేపీ ఓబీసీ మోర్చా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సూచన మేరకు ఈ నియామకం చేపట్టారు. జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అశోక్ వర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ చేతుల మీదుగా శ్రీనివాస్ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, ఓబీసీల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

యాసంగిలో ఆరుతడి (ఉద్యాన) పంటలు మేలు : కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రానున్న యాసంగి సీజన్‌లో ఎల్-నినో ప్రభావంతో తలెత్తే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎల్-నినో ప్రభావం అనుసరించాల్సిన ప్రణాళికలపై వ్యవసాయ, ఉద్యాన,నీటిపారుదల, విద్యుత్,పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల సవాళ్లను సరైన ప్రణాళికతోనే ఎదుర్కొని రైతాంగానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో నీటి ఎద్దడి ముప్పు పొంచి ఉన్నందున, ఈ యాసంగిలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వంటి 'తడి పంటలను' సాగు చేయకుండా



నివారించాలని స్పష్టం చేశారు. అధిక నీటి వినియోగంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖలు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు వారిని మళ్లించాలని సూచించారు. నీటి వనరుల పటిష్ట నిర్వహణపై నీటిపారుదల, భూగర్భ జల శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని, చెరువులు, కుంటలు, ఫామ్ పాండ్లలోని నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలని ఆదేశించారు. అలాగే, వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణం, పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్దేశించారు. వ్యవసాయ విద్యుత్‌ను క్రమబద్ధీకరించి పగటిపూట వృథాను అరికట్టాలని విద్యుత్ శాఖను కోరారు. ఎల్-నినో ప్రతికూల ప్రభావాలపై ప్రతి మండలంలోని 'రైతు వేదికల' ద్వారా రైతులకు సమగ్ర అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, జిల్లా వ్యవసాయాధికారి రవీందర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సందీప్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి

ప్రత్యేక చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల,అక్టోబర్ 15, సత్యదీపిక ఉదయం :

ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని



ఎంఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీలకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి హమాలీలకు దసరా బోనస్‌తో పాటు రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ హమాలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పండుగ బోనస్, యూనిఫాంలను అందించడం జరిగిందని, ఎంఎల్ఎస్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీల సేవలను గుర్తిస్తూ ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడే సింగరేణి కార్మికులకు

లాభాల వాటా పంపిణీ

సింగరేణి ప్రతినిధి,అక్టోబర్15,సత్య దీపిక ఉదయం

సింగరేణి 2025- 2026 ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాలను 596 కోట్లను 34% వాటా శుక్రవారం చెల్లించనున్నట్లు సింగరేణి యాజమాన్యం తెలిసింది ఈ ఆర్థిక సంవత్సరంలో వంద మాస్టర్ల పైన హాజరు ఉన్న ఎన్ సి డబ్ల్యూ ఉద్యోగులకు, మరియు ఎగ్జిక్యూటివ్లకు పంపిణీ చేయనున్నారు హాజరు ఆధారంగా 507.97 కోట్లు, వెయిటేజ్ కింద .. 85.20 శాతం , భూగర్భగనుల్లో కార్మికులకు... 602.26,సిహెచ్ పి, సి ఎస్ పి, ఎస్ టి పి, పి, ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేసే ఉద్యోగులకు 476.78సర్ఫేస్ డిపార్ట్మెంటల్ ఉద్యోగులకు. 440.11గా కార్మికులకు పంచనున్నారు అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 5,500 రూపాయలు పంపిణీ చేయనున్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల్లో వాటా

ప్రకటించక పోవడం పట్ల

కళ్లకు నల్ల గంతలు ధరించి నిరసన తెలిపిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

మంచిర్యాల ,అక్టోబర్15,సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల్లో వాటా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించక పోవడం పట్ల తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కళ్లకు నల్ల గంతలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ సింగరేణి కంపెనీ లో 30-35 సంవత్సరాలు తమ రక్తాన్ని ధారపోసి చీకటి మృత్యు గృహాలాంటి బొగ్గు గనుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి బంగారం లాంటి నల్ల బొగ్గుకు తమ నెత్తురును అద్ది ఎంతో మంది కార్మికులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం కోల్పోయి సింగరేణి సంస్థ సిపిఆర్ఎంఎస్. రెఫర్ చేయబడ్డ సందర్భంలో అహో రాత్రులు కష్టపడి, శ్రమించి ఉత్పత్తి ఉత్పాదక పెంపుదలకు సింగరేణి అభివృద్ధికి, నష్టాల ఊబిలో కూరుకుపోయిన సింగరేణి సంస్థ ను ఈనాడు వేల కోట్ల రూపాయల లాభాలు ఆర్జించడానికి ప్రముఖ పాత్ర వహించి, పదవి విరమణ చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా ఇంతో అంతో లాభాల్లో వాటా ప్రకటిస్తారని గంపెడు ఆశతో ఉన్న విశ్రాంత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశలకు గురి చేసినదని ఆవేదన వ్యక్తం చేశారు. 350-1000 రూపాయిల లోపు కోల్ మైన్స్ బొగ్గు పెన్షన్ పొందుతున్న వారికి, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఆసరా పెన్షన్ల కన్నా అతి తక్కువ పెన్షన్ దారులకు లాభాల్లో వాటా ప్రకటిస్తే సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పిల్ల పాపలతో కలిసి సంతోషంగా జరుపుకుంటమాని ఎంతో ఆశతో ఎదురు చూసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిరాశ , నిస్పృహలకు గురి చేసింది అని పేర్కొన్నారు . గతం లో 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వ్యతిరేక విధానాలు అవిలంభించడం మూలంగానే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్



ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 80 వేల విశ్రాంత కుటుంబాలు ప్రముఖ పాత్ర వహించిన విషయం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోకూడదని ఇకనైనా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సంస్థ కు వచ్చిన లాభాల్లో వాటా ప్రకటించాలని అదే విధంగా గతంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భూ=మీ హెల్త్ కార్డ్ వైద్యం పై 8 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని ఇచ్చిన హామీ ని కూడా ఈరోజు వరకు నెరవేర్చలేదని,10 లక్షలు కాకుండా అధికారులకు మాదిరిగానే 25 లక్షల వరకు వైద్య ఖర్చులు అందించాలని,సొంత గృహాలు లేని విశ్రాంత ఉద్యోగులకు కూడా నెహ్రూ హౌసింగ్ కాలనీలలో సొంత ఇల్లు కల్పించాలని, సింగరేణి లో ఖాళీగా ఉన్న క్వాటర్ లను సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని, ఏరియా హాస్పిటల్ లలో ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వ్యతిరేక విధానాలు అవిలంబిస్తే గతం లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ విధంగా నైతే బుద్ధి చెప్పారో కాంగ్రెస్ పార్టీ కి కూడా బుద్ధి చెప్పే రోజులు రాకుండా చూసుకోవాలని సింగరేణి వ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగుల ఎదురుకునే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు భీం సేన్ , భిక్షపతి , రాజేశం , నర్సయ్య , నారాయణ , సతీష్ తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలం చేర్చి కులానికి ఒక యూనిట్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన

నస్పూర్,అక్టోబర్15,సత్యదీపిక ఉదయం

సీసీ కార్నర్ లో కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలం పెట్టి కులానికి ఒక యూనిట్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం 1931లో బీసీ కుల గణన చేపడితే దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న బీసీ కుల గణన చేపట్టకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నామని, బీసీ కులగనను చేపట్టాలని దేశంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో మా ఉద్యమానికి తలోగ్గిన 10 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాయని, ప్రధాని మోడీ పార్లమెంటులో మేము



కులగనున చేపడతామని చెప్పిన మోడీ ఇప్పుడు మాట తప్పడం బాధాకరమని, జనగణనలో ఓబీసీ కాలం పెట్టకపోవడం అంటే బీసీలను మోసం చేయడమే అవుతుందని, బీసీ కుల గణన చేపడితే చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ ముందుకు వస్తుందని, అలాగే ప్రస్తుతం విద్యా చఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని కేంద్రపాలకులు భావిస్తున్నారని అన్నారు. బీసీలకు ఇవ్వాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా ఎన్ని ఏండ్లు దాటవేస్తారని ప్రశ్నిస్తున్నామని, అలాగే ప్రధాన ప్రతిపక్షమైన ఇండియా కూటమి ఓబీసీ కాలంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం జనగణనలో ఓబీసీ కాలం చేర్చి కులానికి ఒక యూనిక్ కోడు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు ఎండగట్టి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నాం అన్నారు. అలాగే జనగణలో ఓబీసీ సాధించేవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య ,తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, కంచర్ల సదానందం, అశోక వేముల, పెద్దల చంద్రకాంత్, దేవస్థాన నాగరాజ్, ఎండి లతీఫ్, తంగళ్ళపల్లి బాపు వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి





- ఏర్పాట్లను పరిశీలించిన మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ.

మందమర్రి,అక్టోబర్ 15, సత్య దీపిక ఉదయం:

మందమర్రి ఏరియాలోని సింగరేణి హైస్కూల్ క్రీడ మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున గ్రౌండ్‌ను చదును చేసి, ఆకర్షణీయంగా అలంకరించాలని సూచించారు. మెరుగైన లైటింగ్, సౌండ్ సిస్టమ్‌తోపాటు తాగునీటి సదుపాయాలు కల్పించాలని, బతుకమ్మ కొలను ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రంగురంగుల బాణసంచా ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతోపాటు సెక్యూరిటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.



ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను వైభవంగా నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత అధికారులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను విజయవంతం చేయాలని జీఎం కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఓటుజీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భాగవతిజా, డీజీఎం (పర్సనల్) సీహెచ్ అశోక్, అకౌంట్స్ ఆఫీసర్ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మురళి, డీజీఎం (సివిల్) మదీనా భాష, వర్క్‌షాప్ డీవైసీ నరేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, నాయకులు సీవీ రమణ, రాజేశ్వరరావు, సివిల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీతో యూరెటర్లో ఏర్పడిన

సంకుచిత మార్గానికి చికిత్స

మంచిర్యాల,అక్టోబర్15,సత్యదీపిక ఉదయం :

మూత్రం తగ్గిపోవడానికి కారణమైన డిస్టల్ యూరెటరిక్ సంకుచిత మార్గానికి రోబోటిక్ సర్జరీతో విజయవంతంగా చికిత్స చేయడం జరిగిందని యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ యూరాలజిస్టు,ఆండ్రాలజిస్ట్,యూరో -అంకాటజిస్ట్,రోబోటిక్ & రీనల్ ట్రాన్స్‌రెంట్ సర్జన్ డా.యశస్వీ రెడ్డి పర్యవేక్షణలో చికిత్సను అందించారు. గురువారం నార్తన్ ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మంచిర్యాలకు చెందిన 25యేళ్ళ యువతికి కుడివైపు నడుము నొప్పి,మూత్రం తగ్గిపోవడం,కింది భాగంలో ఆడపాదడపా నొప్పి, మూత్ర



సంబంధిత సమస్యలు రాగా మలక్‌పేట్ లోని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా కుడి వైపు డిస్టల్ యూరెటరిక్ స్ట్రక్చర్ ఉన్నట్లు గుర్తించామని,రోబోటిక్ సర్జరీ ద్వారా ఆమెకు చికిత్సను విజయవంతంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. నడుము నొప్పి,మూత్రం తగ్గిపోవడం,పదే పదే మూత్ర సంబంధిత సమస్యలు రావడం వంటి లక్షణాలు కనిపించనట్లైతే నిర్లక్ష్యం చేయకూడదని,నకాలంలో యూరాలజీ పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను గుర్తించి తగిన చికిత్స చేయడం జరుగుతుందని యూరాలజీ వైద్యులు,సమగ్ర పెరి-ఆపరేటివ్ కేర్ అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి,ఆసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.